www.peoplesnews.in
హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 316 ఆదివారం, జూలై 27, 2025, పేజీలు - 12 వెల: 2/-
Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## అత్యంత విశ్వసనీయ
# నేతగా మోడీ
### - గ్లోబల్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్



**న్యూఢిల్లీ, జులై 26:** ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపు కున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వ హించారు. ఈ సర్వేలో ప్రధాని నెం. 1గా మిగతా2లో...





### తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి
# కీలక భూమిక

- సిద్ధాంత రాజకీయలు లేవు..స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్
- తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక
- సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
- జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదాన కార్యక్రమంలో సీఎం రేవంత్

**హైదరాబాద్,జూలై26:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్రత్యేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని మిగతాది 2లో...

## టూవీలరన్ను ఢీకొన్న ట్యాంకర్
### - తండ్రీ, కూతుళ్ల దుర్మరణం



**రంగారెడ్డి, జూలై24:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న మిగతా2లో...

## రేవంత్ కట్టుబానిసలుగా
# పోలీసులు

- వారు గడ్డి తింటున్నారా..అన్నం తింటున్నారా
- మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
- బిఆర్ఎస్వీ సభలో కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,జూలై26:** తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని మిగతా2లో...

### ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్‌గా
# హైదరాబాద్



### - నోవాటెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్ నెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ది గ్రాండ్ మాస్టర్ 2025 - హైదరాబాద్ ఎడిషన్' ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు


**హైదరాబాద్,జూలై26:** ప్ర పంచ యవనికపై తెలం గాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తున్న హైద రాబాద్ 'ఎ మర్జింగ్ లీగల్ టెక్ హబ్'గా మారు తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. నోవాటెల్ హెచ్ఐసీసీలో లెక్స్ విట్ నెస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన 'ది గ్రాండ్ మాస్టర్ 2025 – హైదరాబాద్ ఎడిషన్' ము గింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే.. 'ఒక న్యాయవాదిగానే నా ప్రస్థానం మొదలయ్యింది. ఆ తర్వాత అనుకోని పరిస్థితుల్లో రాజ కీయాల్లోకి వచ్చాను. అప్పటికీ, ఇప్పటికీ న్యాయ వ్యవస్థలో అనేక మార్పులొచ్చాయి. ముఖ్యంగా టెక్నాలజీ వినియోగం గణనీయంగా పెరిగింది. ఏఐ ఆధారిత న్యాయ పరిశోధన, వర్చువల్ మిగతా2లో...

## గోవా గవర్నర్‌గా
# అశోక్ గజపతి ప్రమాణం

- హాజరైన లోకేశ్ పలువురు టిడిపి నేతలు




**పనాజి, జులై 26:** గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎపి మంత్రులు నారా లోకేష్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు– పలువురు టిడిపి ఎంపీలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో అశోక్ గజపతి రాజు తన కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం ఉదయమే గోవాకు చేరుకున్నారు. ఆయన వెంట మిగతా2లో...


2లో

### భారీ వర్షాలతో పొంగుతున్న
## వాగులు, వంకలు

## బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు


2లో




## కార్గిల్ యుద్ధవీరుల
# సంస్మరణ

- నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని

**న్యూఢిల్లీ, జులై 26:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవాను లు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు– త్రివిధ దళాధిపతులు మిగతా2లో...

### డిఎ శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య
# తీవ్ర విభేదాలు

- ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన


2లో

## తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక

(మొదటి పేజీ తరువాయి)

సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ-, ఇక్ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమొక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

## అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

(మొదటి పేజీ తరువాయి)

నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశా రు. భారతీయులతో పాటు- ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూర గొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తు న్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటిం గ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠం గా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. స్థానాల్లో అర్జెర టీ-నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

## టూవీలరన్‌ను ఢీకొన్న ట్యాంకర్

(మొదటి పేజీ తరువాయి)

తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కు పోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టమ్మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాథేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు.లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచా రిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గోవా గవర్నర్‌గా అశోక్‌గజపతి ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

కుమార్తె స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి, భార్య సునీలాగజపతి, ఇతర కుటుంబ సభ్యులు వెళ్లారు. అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి జిల్లాలో ఉన్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో గోవాకు తరలి వెళ్లారు. గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారంలో పాల్గొనేందుఉ టిడిపి శ్రేణులు కూడా హాజరయ్యారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రివర్గ సభ్యులు, ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ బీజేపీ అధ్యక్షుడు, నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణస్వీకారం అనంతరం అశోక్ గజపతిరాజును గోవా అధికారులు పరిచయం చేసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ స్వయంగా పరిచయం చేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్.. గజపతిరాజుకు బొకే ఇచ్చి.. శాలువా కప్పి సన్మానించారు.

## కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ

(మొదటి పేజీ తరువాయి)

కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు.మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టు-దలకు ఈ రోజు చిహ్నామని వ్యాఖ్యాని ంచారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు. 1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

## రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ-ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ-ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

## ఎమర్జింగ్ లీగల్ టెక్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు రూమ్‌లు, రియల్ టైమ్ కేసు ట్రాకింగ్, ఈ-ఫైలింగ్ లాంటివి అందు బాటు లోకొచ్చాయని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.న్యాయవాదులు కేవలం కోర్టు అధికారులు మాత్రమే కాదని, సమా నత్వాన్ని అందించే వాస్తు శిల్పులు, రాజ్యాంగం దేశ ప్రజలకు ప్రసాదించిన హక్కులకు సంరక్షులని కొనియాడారు. 'ఇప్పుడు న్యా య వాదులు అంటే కేవలం న్యాయ నిపుణులు మాత్రమే కాదు. బిజి నెస్ ఎనేబులర్లు, కాంప్లియెన్స్ నావిగేటర్లు, టెక్ ఇంటిగ్రేటెడ్ అడ్వైజర్లు.అడ్మినిస్ట్రేషన్ పరంగా న్యాయపర మైన కార్యకలాపాల కోసం 63 శా తం పెద్ద భారతీయ కంపెనీలు ఏఐ, ఆటోమేషన్ పైనే ఆధా రప డుతున్నాయని నాస్కామ్ లీగల్ టెక్ రి పోర్ట్ - 2025 స్పష్టం చే స్తోంది. హై దరాబాద్ లో 120కి పైగా స్టార్టప్ కంపెనీలు ఈ-డిస్కవ రీ, డిస్ప్యూట్ అనలిటిక్, వర్చువల్ ఐపీఆర్ ప్లాట్ ఫామ్స్ తదితర రంగాల్లో నూతన ఆవిష్కరణలపై పనిచేస్తున్నాయన్నారు. 5 కోట్లకు పైగా పెండింగ్ కేసులు దేశంలోని వివిధ న్యాయస్థా నాల్లో 5.15 కోట్లకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గతేడాది డి సెంబర్ లో కేంద్రం ప్రకటించింది. వీ టిలో కేవలం జిల్లా న్యాయస్థానాల్లోనే 4.56 కోట్ల కేసులు అపరిష్కృ తంగా ఉన్నాయి. తెలంగాణ లోనూ 10 లక్షలకు పైగా కేసులు పెండింగ్ లో ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చే స్తున్నాయి. ఆలస్యమైన న్యాయం నిరాకరించబడిన న్యా యంతో సమానమని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం జీవనోపాధిగా మాత్రమే చూడొద్దు... 'న్యాయవాద వృత్తిని కేవలం జీవనోపాధిగా మాత్రమే చూడొద్దు. సమాజం పట్ల ఒక బా ధ్యతగా భావించాలి. చట్టాన్ని తెలుసుకో వడమే కాదు, మార్పులకు అను గుణంగా సంక్లిష్ట సమస్యలను పరి ష్కరించే నేర్పును అలవర్చుకోవాలి. నిజమైన క్లయింట్ కేవలం మి మ్మల్ని నియమించు కు న్న వ్యక్తి లేదా సంస్థ మాత్రమే కాదు. మీపై ఆధారపడిన వ్యవస్థ అ ని కూడా గుర్తించాలి.రాజ్యాంగ పీఠిక ప్రకారం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అం దరికీ అందించేందుకు కృషి చేయాలి. ఎల్లప్పుడూ న్యా యం పక్షానే ఉండాలని యువ న్యాయవాదులకు సూచించారు.కార్యక్రమంలో లెక్స్ విట్ నెస్ ప్రతి నిధులు అభిజిత్, శ్రీనివాస్, పలు కంపెనీల లీ గల్ హెడ్స్ తదితరులు పాల్గొన్నారు.


## భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

**హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత**

**పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం**

**కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం**

హైదరాబాద్,జూలై26: హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు- నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు- ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది.



దీంతో పాటు- మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు- ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది. భారీగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం పోతంగల్ కుర్దు- నాగ్లూర్ శివారులోని పొలాలకు సుమారు 30 మంది రైతులు వరినాట్లు- వేయడానికి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తమ ఇళ్లకు వెళ్లేందుకు వారంతా ఆ ప్రాంతంలోని కాటేవాడి వాగును దాటు-తుండగా.. వరద ఉధృతి పెరగడంతో వారంతా చిక్కుకున్నారు. సుమారు మూడు గంటలపాటు- వరదలో నిరీక్షించారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత గుంపుగా వాగు దాటారు.

## బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

**కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు**

**నికరజలాలే లేనప్పడే మిగులు జలాలు ఎక్కడివి**

**చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం**

**కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం**

**బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు**



/హైదరాబాద్,జూలై26: సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి- బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు.ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి పంపిస్తు న్నారని మండి పడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్త వాలు చెప్పా ల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జిల్లాల్లో వాటాను కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తానని హరీష్ రావు పేర్కొన్నారు.

## డిఏ శివకుమార్, సిద్దరామయ్యల మధ్య తీవ్ర విభేదాలు

- **ఢిల్లీలో ఇరు నేతల అధికారులు బాహాబాహీ**
- **ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

న్యూఢిల్లీ,జులై 26: 'సీఎం మార్పు' అంశంపై కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ అనూహ్య ఘటనలు చోటుచేసు కుంటున్నాయి. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. తన చేతుల్లో ఏమీ లేదని డీకే శివకుమార్ అంటున్నా సీఎం పీఠం విషయంలో సిద్ధూ, డీకే వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో మరో కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇటీవల దిల్లీలోని కర్ణాటక భవన్‌లో కర్ణాటక సీఎం, డిప్యూటీ- సీఎంల ప్రత్యేక అధికారులు పరస్పరం దాడి చేసుకున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వంలో లుకలుకలు మరోసారి బయటపడ్డాయి. పార్టీ వర్గాల ప్రకారం.. సిద్ధరామయ్య వద్ద ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌కుమార్ అనే అధికారి తనను షూతో కొట్టినట్లు- శివకుమార్ వద్ద పనిచేసే ప్రత్యేక అధికారి ఆంజనేయ ఆరోపించారు. . అయితే ఈ ఘర్షణకు సంబంధించిన సీసీటీ-వీ ఫుటేజీని కార్యాలయంలోని



అవుట్ సోర్సింగ్ సిబ్బంది తొలగించినట్లు- తెలుస్తోంది. ఈ విషయంపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను అడుగగా ఇరువురు అధికారుల మధ్య జరిగిన ఘర్షణ విషయం తన దృష్టికి రాలేదని అన్నారు.

# సిలారపు రాజనర్సింహకు మంత్రి దామోదర్ నివాళులు



మెదక్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి బడుగు, బలహీన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం శాసనసభ్యులుగా, చట్టసభలలో సుదీర్ఘ పోరాటం చేసిన దార్శనికులు సిలారపు రాజనర్సింహ వర్ధంతి సందర్భంగా వారి తనయుడు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని వారి నివాసంలో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి రాజనర్సింహ అందించిన సేవభావాన్ని, రాజకీయ విలువలను, ఆశయాలను, అందోల్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం చేసిన కృషిని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్మరించుకున్నారు. అందోల్ నియోజక వర్గం నుండి 1967, 1972, 1978 శాసన సభ్యులుగా హ్యాట్రిక్ సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రిగా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి సుదీర్ఘ కాలం పాటు సేవలను అందించి చిరస్థాయిగా నిలిచారని మంత్రి దామోదర్ రాజనర్సింహ కొనియాడారు.

# ములుగు జిల్లా కేంద్రంలో ఘనంగా కుంజ సూర్య జన్మదిన వేడుకలు

## హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు





ములుగు జిల్లా ప్రతినిధి జూలై 26(పీపుల్స్ న్యూస్) రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య జన్మదినం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో సూర్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు సూర్య జన్మదిన వేడుకలకు ములుగు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు,మహిళ నాయకులు,సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,చైర్మన్లు డైరెక్టర్లు, మీడియా మిత్రులు,సూర్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారులి

# డబ్బులు ఇస్తావా నాతో సన్నిహితంగా దిగిన ఫొటోలు బయటపెట్టమంటావా

- ప్రియురాలికి బెదిరింపులు
- పోలీసులను ఆశ్రయించిన యువతి




హైదరాబాద్: 'డబ్బులు ఇస్తావా..నాతో సన్నిహితంగా దిగిన ఫొటోలు, వీడియోలు మీ కుటుంబసభ్యులకు పంపమంటావా' అంటూ ప్రియురాలిని బ్లాక్ మెయిల్ చేశాడు ప్రియుడు. దిక్కుతోచని స్థితిలో ఆ యువతి పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన యువతి(19) ఎస్.ఆర్.నగర్‌లోని ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ టెలికాలర్ ఉద్యోగం చేస్తుంది. ఆరు నెలల క్రితం యువతికి తరుణ్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు.కొంత కాలానికి స్నేహితులయ్యారు. యువతితో సన్నిహితంగా ఉన్న సమయంలో ఆమెకు తెలియకుండా ఫొటోలు, వీడియోలు తీసుకున్నాడు. మూడు రోజుల నుంచి డబ్బు ఇవ్వాలని.. లేకుంటే సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలు కుటుంబసభ్యులకు పంపుతానని బెదిరింపులకు గురిచేశాడు. ఆందోళనకు గురైన ఆ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్.ఆర్.నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కొన్ని సంస్థలు మాత్రమే చరిత్రలో నిలుస్తాయి అదే జాగృతి : ఎమ్మెల్సీ కవిత




కుత్బుల్లాపూర్, జూలై 26 : తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని తయారు చేయాలనేదే తెలంగాణ జాగృతి లక్ష్యమని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం కొంపల్లిలో రాష్ట్ర స్థాయి తెలంగాణ జాగృతి లీడర్ శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గత 19 ఏండ్లుగా తెలంగాణ కోసం జాగృతి పని చేస్తుందన్నారు. ఆంధ్రా సినిమాలను అడ్డుకున్న చరిత్ర తెలంగాణ జాగృతికి ఉందన్నారు.ఉద్యమ సమయంలో తెలంగాణ యాసను కించపరిచిన క్యారెక్టర్‌కు నంది అవార్డును ప్రకటించారని, దీంతో నంది అవార్డుల ఫంక్షన్ దగ్గర నిరసన తెలిపామన్నారు. తెలంగాణ వాళ్ల డబ్బులతో సినిమాలు తీసి తెలంగాణకు వ్యతిరేకంగా పని చేశారన్నారు. ఆ సమయంలో ఆంధ్రా సినిమాలను అడ్డుకోవాలని జాగృతి పిలుపునిచ్చిందన్నారు. ఎంతటి వారికైనా ఎదురొడ్డి నిలబడిన సంస్థ తెలంగాణ జాగృతి అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ వనరులకు నష్టం జరిగితే ఊరుకునే పరిస్థితి లేదన్నారు.తెలంగాణ వచ్చాక మూస ధోరణిలో పోలేదని, కేసీఆర్ నాయకత్వంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం పని చేశామన్నారు. చాలా సంస్థలు పుట్టుకొస్తాయి.. పోతాయి కానీ కొన్ని మాత్రమే చరిత్రలో నిలుస్తాయని.. అదే జాగృతి అని కొనియాడారు. లీడర్ అంటే తెల్లబట్టలు వేసుకొని అద్దాలు పెట్టుకొని తిరిగే వాళ్లు కాదని, ప్రతి ఒక్కరు సంస్థాగతంగా.. ప్రజావసరాలకు అనుగుణంగా పని చేసేవాళ్లే లీడర్ గుర్తు చేశారు. లీడర్‌కు సమాజంపై కనీస స్పృహ ఉండాలని, మన ఇంట్లో ఉన్న చెత్తను పక్కింట్లో వేయకుండా ఉండడమే సామాజిక భాధ్యత అని అన్నారు. జాగృతి కార్యకర్తలు పదునైన సమాధానం ఇవ్వాలే తప్పా తిట్లు, వల్గర్ భాషకు తావివ్వద్దని.. గాంధీజీ చెప్పిన అహింస మార్గంలో జాగృతి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాగృతి రాష్ట్ర, జిల్లాల భాద్యులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు



హైదరాబాద్, జులై 26: బీఆర్ఎస్ నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. రాజేంద్ర నగర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ 356(2),353352 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి వైద్యాన్ని అందించాలి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కుత్బుల్లాపూర్, జూలై 26 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన 'జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్' ను బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎంపీ ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనుభవం గల డాక్టర్ల బృందంతో ఏర్పాటు చేసిన "జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్" యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అధునాతన రోబోటిక్స్ వైద్య చికిత్స ద్వారా ఖచ్చితమైన రోగనిర్ధారణ, చికిత్స చేయవచ్చని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. వేగంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, విస్తరిస్తున్న నగరానికనుగుణంగా శివారు ప్రాంతాల్లోని ప్రజలకు రోబో టిక్స్ వంటి అత్యాధునిక సాంకేతికతో చికిత్సను అందించేందుకు ఏర్పాటైన 'జేడ్ స్పెషాలిటీ హాస్పిటల్' ప్రజలందరికీ తక్కువ ధరలో మంచి వైద్యాన్ని అందించి మంచి పేరును గడించాల న్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, సువర్ణ, నాయకులు లక్ష్మణ్ గౌడ్, కృష్ణ సాగర్, ఎండీ.ఖాదర్ (షన్ను భాయ్), ఎర్రోళ్ల లక్ష్మణ్, డాక్టర్ శైలజ, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కౌసర్, ఇతర డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డుపై కేజీ వీల్స్ నడిపితే చర్యలు తప్పవు : ఎస్ఐ అరుణ్ కుమార్



రాయపోల్, జులై 26 : కొత్తగా వేసిన బీటీ రోడ్లపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని దౌల్తాబాద్ ఎస్ఐ అరుణ్ కుమార్ హెచ్చరించారు. శనివారం ఎస్ఐ అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. బీటీ రోడ్డుపై కేజ్‌వీల్స్ తో ట్రాక్టర్ నడపవద్దని సూచించారు .రోడ్లపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్‌ను నడపరాదని.. ఒకవేళ రోడ్డు మీదకు ట్రాక్టర్‌ను తీసుకు వస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. బీటీ రోడ్లపై ట్రాక్టర్ కేజ్‌వీల్స్ తో నడిపితే రోడ్డు పగుళ్లుపోతుందని. అందరికీ, ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడే రోడ్డును పాడు చేసుకోవద్దన్నారు. ట్రాక్టర్ కేజ్‌వీల్స్ ను నడిపించవద్దని ఈ విషయంలో రైతులు ట్రాక్టర్ యజమానులు పోలీసుల సూచనలు, సలహాలు పాటించాలని పేర్కొన్నారు.వ్యవసాయ పనులు ఉంటే కేజ్‌వీల్స్‌ను ట్రాక్టర్‌పై తీసుకుపోయి అక్కడనే ఫిట్టింగ్ చేసుకుని వ్యవసాయ పనులు చేసుకోవాలని కోరారు. ట్రాక్టర్ యజమానులు ఇష్టారాజ్యంగా రోడ్లపై కేజ్‌వీల్స్‌ను నడిపిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# రేవంత్ రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడో వివరించిన దేశపతి శ్రీనివాస్



హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అంటే ద్వేషమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ అంటే ఆయనకు అసహనమని తెలిపారు. తెలంగాణ ఉద్యమం రావడం మీదనే ఆయనకు ఉక్రోశం ఉందని విమర్శించారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు దేశపతి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడో వివరించారు.జై తెలంగాణ నినాదం అంటే మన విజయగాథ.. మనం సాధించిన విజయ చరిత్ర అని దేశపతి శ్రీనివాస్ అన్నారు. ఆ నినాదం తలచుకుంటే మనకు అనేక సంఘటనలు గుర్తుకొస్తాయని తెలిపారు. సకల జనుల సమ్మె, సాగర హారం, వంట వార్పు, రోడ్ల దిగ్బంధం, చివరకు తెలంగాణను సాధించిన విజయగాథ గుర్తొకొస్తదని చెప్పారు. 'అదే రేవంత్ రెడ్డికి తన అవమానం గుర్తొస్తది. తాను ఓడిపోయి సంగతి యాదికొస్తది. చివరి నిమిషం దాకా తెలంగాణ రాకుండా ఆపేందుకు చేసిన ప్రయత్నాలు గుర్తొస్తాయి. అందుకే ఆయన జై తెలంగాణ అని అనడం ఇష్టం ఉండదు.' అని తెలిపారు.రేవంత్ రెడ్డి నోటికొచ్చినట్లు హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చారని మండిపడ్డారు. అన్నీ తెలిసే అధికారం కోసం కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు తీసేస్తే రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయని రేవంత్ రెడ్డి అన్నాడని గుర్తుచేశారు. 25 లక్షల కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామని నమ్మబలికారని అన్నారు. చివరకు అన్ని హామీలు ఎగ్గొట్టి మోసం చేశారని మండిపడ్డారు.ఎవరి కోసం ఎదురుచూడకుండా అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపామని తెలిపారు. అప్పుడు తెలంగాణకు కేంద్రంలోని మోదీ సర్కార్ సహకరించలేదని తెలిపారు. కాంగ్రెస్ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. జై తెలంగాణ నినాదం అంటే చంద్రబాబు తెలంగాణ పొలిమేర దాటి ఆంధ్రా కరకట్టకు పోయిన సంగతి యాదికొస్తది అని చెప్పారు. చంద్రబాబు విజయవాడకు పోయిండు.. రేవంత్ రెడ్డి చంచల్‌గూడకు పోయిండు.. జై తెలంగాణ అంటే అది గుర్తొస్తది.. అందుకే ఆయనకు జై తెలంగాణ అని అనడం ఇష్టం ఉండదని వివరించారు

# మునుగోడు ఎంపీపీఎస్‌కు లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ చేయూత




మునుగోడు, జూలై 26 : మునుగోడు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఎలైట్ నల్లగొండ ఆధ్వర్యంలో శనివారం షూస్, బెల్ట్, టై, ఐడి కార్డులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఎలైట్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఎలైట్ 200 దేశాల్లో పనిచేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు టీచర్లు, తల్లిదండ్రులు చెప్పింది విని మంచి స్థాయికి ఎదగాలని, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎలైట్ సభ్యులను, అతిథులను పాఠశాల సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ తలమల్ల మల్లేశం, పాఠశాల హెచ్ఎం, లయన్ సుంకరి భిక్షం గౌడ్, బాతరాజు అంజయ్య, పాల్వాయి హరిప్రసాద్, ఇంద్రకంటి ఇంద్రారెడ్డి, ఉప్పల రవికుమార్, అద్దంకి సునిల్, పీఆర్‌టీయూ మునుగోడు మండల అధ్యక్ష, కార్యదర్శులు యూసుఫ్ పాషా, మేకల అన్నపురెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకన్న గౌడ్, కళావతి, ఎలైట్ సభ్యులు మల్వాల మల్లయ్య, గోవింద్ రెడ్డి, బోయపల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితుల ధర్నా

## భూ పరిహారంపై రైతుల మండిపాటు



ఊట్కూర్ : నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు జి. వెంకట్రామారెడ్డి ఆరోపించారు. నిర్వాసితుల సంఘం జిల్లా కమిటీ పిలుపుమేరకు శనివారం ఊట్కూర్ మండల కేంద్రంలో రైతులు తహసీల్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.స్థానిక మెయిన్ బజార్ నుంచి ప్లకార్డుల ప్రదర్శనతో ర్యాలీగా వెళ్లిన రైతులను కార్యాలయం మెయిన్ గేట్ బయటనే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పోలీసుల నడుమ కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రతిఘటించిన రైతులు కార్యాలయం కాంపౌండ్ వాల్ లోపలికి ప్రవేశించి ధర్నా నిర్వహించారు. నెల రోజులుగా భూ నిర్వాసితులు వివిధ రూపాల్లో తమ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని, అధికారులు సైతం తాము నిర్ణయించిన భూ పరిహారం తీసుకోవాలని రైతులను ప్రలోభాలకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.సీఎం సొంత నియోజకవర్గం లగచర్ల ఇండస్ట్రీ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ. 20 లక్షల పరిహారంతో పాటు కంపెనీ నుంచి మరో నాలుగు లక్షల పరిహారం, ఇతర సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులను ఆదుకోవడంలో మాత్రం మరో రకంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాసితులకు సరైన న్యాయం చేయకుండా ప్రాజెక్టు పనులు చేపట్టరాదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 14 లక్షల పరిహారం రైతులకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు.వాస్తవ పరిహార నిర్ధారణ కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులతో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, కమిషన్ నిర్ధారించిన బేసిక్ ధరకు 2013 చట్టాన్ని అన్వయించి భూ పరిహారం అందజేయాలని కోరారు. భూ నిర్వాసితులను ఆదుకునేందుకు మంత్రి వాకిటి శ్రీహరి స్పందించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దొబ్బలి హనుమంతు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ నారాయణ రెడ్డి పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. వివిధ డిమాండ్లతో తహసిల్దార్ రవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మరాజు గౌడ్, మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కోరం మహేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, సురేందర్ రెడ్డి, అనీల్ రెడ్డి, రాంరెడ్డి, బాల్ రాజ్, విజయ భాస్కర్ రెడ్డి, వడ్డే పెద్ద హనుమంతు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇకపై ఆన్‌లైన్‌లోనే శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం టికెట్లు



**తిరుపతి :** తిరుపతి అలిపిరిలోని సప్త గోప్రదక్షిణ మందిరంలో టీటీడీ ప్రతి రోజు నిర్వహించే శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహం టికెట్లను ఆగస్టు 1 నుంచి ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయనున్నట్లు అధికారులు వివరించారు. ప్రతి రోజు భక్తులకు కరెంటు బుకింగ్ ద్వారా 50 టికెట్లు, ఆన్‌లైన్‌లో 150 టికెట్లు జారీ చేస్తున్నామని, భక్తుల విజ్ఞప్తి మేరకు మొత్తం 200 టికెట్లు ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయాలని టీటీడీ నిర్ణయించిందని అన్నారు.భక్తుల కోరిక మేరకు శ్రీవారి పాదాల వద్ద తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించేలా టీటీడీ ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. ఈ విశేషహోమంలో రూ.1600 చెల్లించి ఇద్దరుగృహస్తులు మాత్రమే పాల్గొనవచ్చని సూచించారు. హోమంలో పాల్గొనే గృహస్తులకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కల్పిస్తామన్నారు.

## ఎగురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 20మందికి అస్వస్థత




**నంద్యాల జులై 26:** నంద్యాల జిల్లా పాణ్యం మండల పరిధిలో ఉన్న నేరవాడ గురుకుల పాఠశాల లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన సంఘటన చోటుచేసుకుంది. 20మంది విద్యార్థులు రాత్రి నుండి తీవ్ర వాంతులు, విరేచనాలతో అల్లాడుతున్న విద్యార్థులను ప్రభుత్వాసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. కొందరు విద్యార్థుల పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. విద్యార్థులను పాణ్యం డీఎస్ హెచ్ హాస్పిటల్ లో చేర్పించి వైద్యం అందిస్తున్నారు.విద్యార్థుల ఫుట్ పాయిజన్ ఘటనపై జిల్లా కలెక్టర్ రాజకుమారి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. వెంటనే సంబంధిత అధికారులను హాస్టల్ కు పంపించి పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఘటనపై పర్యవేక్షిస్తూ నివేదికను కలెక్టర్ కు ఇస్తున్నట్లు తెలిపారు. ఈఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


## నీటి కేటాయింపులెప్పుడు

**- కృష్ణా బోర్డు తీరుతో ఉభయ రాష్ట్రాల నడుమ చిచ్చు**



**అమరావతి,:** ఈ నీటి సంవత్సరంలో కృష్ణా జలాల పంపిణీపై అధికారిక నిర్ణయం తీసుకోకుండా కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) అలసత్వం ప్రదర్శించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపుగా రెండు నెలలుగా బోర్డు సమావేశమే కాలేదు. కేఆర్‌ఎంబీ చైర్మన్ అతుల్ జైన్ కేంద్ర జల సంఘం చైర్మన్‌గా నియమితులయ్యారు. బోర్డు బాధ్యతలను అదనంగా చూస్తున్నారు. కేఆర్‌ఎంబీకి శాశ్వత చైర్మన్‌ను ఇంకా నియమించలేదు. దీంతో నిర్ణయాలు దాదాపు నిలిచిపోయాయి. ఈ ఏడాది జూన్ 1నుంచి 2025-26 కొత్త నీటి సంవత్సరం మొదలైంది. కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకూ కేటాయించాల్సి ఉంది. రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి దాకా నీటి కేటాయింపులపై బోర్డు సమావేశాన్నే ఏర్పాటు చేయలేదు. మహారాష్ట్ర, కర్ణాటకల్లో భారీవర్షాలతో వరద తరలివస్తోంది. శ్రీశైలం డ్యాం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. రెండు రాష్ట్రాలూ జోరుగా విద్యుదుత్పత్తి చేస్తూ సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నాయి. ఇప్పటికే రెండుసార్లు శ్రీశైలం గేట్లెత్తి నీటిని దిగువకు వదిలారు. సాగర్ నుంచి కూడా దిగువకు నీటిని వదులుతున్నారు. వీటిని వినియోగించడానికి రాష్ట్రం సిద్ధం కావడంతో.. ఏపీ జలదోపిడీకి పాల్పడుతోందని తెలంగాణ విమర్శలు ప్రారంభించింది. ఏపీ మాత్రం సంయమనం పాటిస్తోంది. జూన్ మూడోవారంలో నీటి కేటాయింపులపై రెండు రాష్ట్రాలతోనూ సమావేశం కావలసిన బోర్డు.. ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో రెండు రాష్ట్రాల మధ్య చిచ్చుకు కారణమవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## ఎస్వీ జూపార్క్‌లో బైక్‌పై దాడికి యత్నించిన చిరుత



**తిరుపతి:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుపతిలో చిరుతల సంచారం కలకలం సృష్టిస్తున్నది. గత కొంతకాలంగా భక్తులు, వాహన దారులపై చిరుత పులులు దాడులకు పాల్పడుతున్నాయి. తాజాగా అలిపిరి ఎస్వీ జూపార్క్ రోడ్డులో ఓ బైక్‌పై చిరుతపులి దాడికి యత్నించింది. శుక్రవారం రాత్రి ఓ బైక్‌పై ఇద్దరు యువకులు ఎస్వీ జూపార్క్ మీదుగా వెళ్తున్నారు.ఈ క్రమంలో పొదల్లో పొంచి ఉన్న చిరుతపులి ఒక్కసారిగా బైక్‌పై దూకింది. అయితే మోటారు సైకిల్ స్పీడ్‌లో ఉండటంతో అది పక్కకు పడిపోయింది. దీంతో వారు పులి పంజా నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఇదంతా అదే సమయంలో కారులో వెళ్తున్న వారు తమ సెల్‌ఫోన్‌లో బంధించారు. కాగా, వరుస ఘటనలతో తిరుపతివాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన షెడ్యూల్ ఖరారు




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు సీఎంవో కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. (శనివారం జులై 26) రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి సింగపూర్ వెళ్లను న్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్‌పోర్టుకు సీఎం చంద్రబాబు బృందం చేరుకోనున్నారు. సీఎం చంద్రబాబుతో సింగపూర్ పర్యటనలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పీ.నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొననున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌తో పెట్టుబడుల సాధన కోసం రేపటి నుంచి ఐదు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు.ప్రముఖ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. మొదటి రోజు సింగపూర్‌లో తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు. సింగపూర్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్‌తో సహా పలు దేశాల నుంచి తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజరుకానున్నారు. ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి దాదాపు 1500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారిని ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు చేయడం వంటి తదితర అంశాల గురించి ఈ సమావేశంలో మాట్లాడనున్నారు. జీరో పావర్టీ -4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలను కోరనున్నారు. ఎగు మతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు చేయడంపై చర్చించనున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచ డంపై మాట్లాడనున్నారు. స్పోర్ట్స్, పోర్ట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను సీఎం చంద్రబాబు బృందం సందర్శించనున్నారు.

## అనుమానాలొద్దు ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తాం

**- మీ సమస్య.. మా బాధ్యత'లో పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం(అనంతపురం):** ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకూ తప్పక పరిష్కారం చూపిస్తామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. పట్టణంలోని శివానగర్, కేశవనగర్‌లో జరిగిన 'మీ సమస్య.. మా బాధ్యత' పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, అక్కడే ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. కేశవనగర్‌లో గ్రీవెన్స్ నిర్వహించారు.సచివాలయ సిబ్బంది, మున్సిపల్, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో తమ దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. వాటిని పరిష్కరించే బాధ్యతను తీసుకుంటామని అన్నారు. సచివాలయ స్థాయిలో ఉన్నవి ఇక్కడే పరిష్కరిస్తామని, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని అన్నారు.వైసీపీ హయాంలో నిర్ణయాలవల్ల పింఛన్లు, ఇంటి స్థలాల పట్టాల విషయంలో అక్రమాలు జరిగాయని, అర్హులకు అన్యాయం జరిగిందని అన్నారు. పరిశీలించి, న్యాయం చేస్తామని అన్నారు. అమరావతి గురించి మాట్లాడే నైతిక హక్కు మాజీ సీఎం జగన్‌కు లేదని విమర్శించారు. వారి ఎమ్మెల్యేలతో కలిసి అక్కడ పర్యటిస్తే జరిగిన అభివృద్ధి ఏమిటో తెలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏపీసీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి చింతలపల్లి మహేశ్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు పరిశే సుధాకర్, 7వ వార్డు ఇన్‌చార్జి పల్లపు రవీంద్ర పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశాలకు విమాన సర్వీసులు వేయండి



**తిరుపతి :** కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌న, రాష్ట్ర ఎన్నారై శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లను గల్ఫ్ ఎంప వర్మెంట్ కోఆర్డినేటర్, తెలుగు సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు కుదరవల్లి సుధాకర రావు కలిశారు. తిరుపతి ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా తీర్చిదిద్ది, కువైట్ సహా గల్ఫ్ దేశాల నుంచి నేరుగా విమానాల రాకపోకలు ప్రారంభి ంచాలంటూ విన్నవించి వినతిపత్రాన్ని సమర్పించారు. అలాగే విజయవాడ ఎయిర్‌పోర్టుకు కూడా గల్ఫ్ దేశాల నుండి డైరెక్ట్ విమానాలు నడిపించాలని కోరారు. దీనికి కేంద్ర కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి లోకేష్ గారు, కొండపల్లి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు.వీలైనంత త్వరగా కువైట్ నుండి తిరుపతికి సర్వీసులు ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. ప్రస్తుతం కువైట్ నుండి ఇండియాకి ఉన్న సీటింగ్ కెపాసిటీని 12,000 నుండి 18,000 వేలకు పెంచామని, వివిద విమానయాన సంస్థలతో చర్చలు కూడా జరిపామని తెలిపారు. వీలైనంత త్వరలో కువైట్‌కి సర్వీ సులు ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు. ఇదే విషయమై కేంద్ర మంత్రి ఒక వీడియో సందేశంలో కూడా తెలిపారు.తాము అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించి తగిన చర్యలు చేపట్టినందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేష్‌కి సుధాకర రావు ధన్యవాదాలు తెలియ చేశారు. అలాగే మంత్రి లోకేష్‌కు కువైట్‌లో తెలుగుదేశం పార్టీ తరఫున కార్యకలాపాల గురించి సుధాకర రావు వివరించారు.

## కనికరం చూపిన కలెక్టర్ ధన్యవాదాలు తెలిపిన గ్రామస్థులు



**బాపట్ల జిల్లా :** పి4 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం. పేద కుటుంబాలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేసేందుకు పారిశ్రామికవేత్తలు దత్తత తీసుకోవడమే పి4 పథకం. పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించి ఆ కుటుంబాలను పారిశ్రామికవేత్తలు దత్తత తీసుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. తద్వార రాష్ట్రంలో పేదరికం తగ్గించాలన్న ఉద్దేశంతో సిఎం చంద్రబాబు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఇప్పటికే ఈ పథకంలో భాగంగా పలువురు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నారు. ఈక్రమంలోనే బాపట్ల కలెక్టర్ వెంకట మురళి ఔదార్యం చాటుకున్నారు. కేవలం పారిశ్రామిక వేత్తలే కాదు మనస్సున్న ప్రతిఒక్కరూ ఈ పథకంలో భాగస్వాములు అవుతున్నారనడానికి బాపట్ల కలెక్టర్ వెంకట మురళి మార్గదర్శకంగా నిలిచారు.బాపట్ల జిల్లా చెరుకుపల్లిలో పి4 సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఆర్థికంగా అత్యంత దుర్భర పరిస్థితిలో ఉన్న యానాది సామాజిక వర్గానికి చెందిన కొన్ని కుటుంబాల గురించి సమావేశంలో చర్చకు వచ్చింది. సామాజిక వెనుకబాటుతనానికి గురయ్యే ఈ సామాజిక వర్గానికి చెందిన స్థానికులు ఇంకా అనేక విషయాల్లో వెనుకబడే ఉన్నారు. చేపలు పట్టడం, ప్లాస్టిక్ లాంటి వ్యర్థాలను ఏరుకోవడం, హోటల్స్ లో పారిశుద్య కార్మికులుగా పనిచేయడం వీరంతా చేస్తుంటారు. వీరి సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలుసుకున్న కలెక్టర్ వెంకట మురళి చలించిపోయారు.ఆ కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకురావాలంటే ఎవరో ఎందకని తానే ముందుకొచ్చారు కలెక్టర్ వెంకట మురళి. పది కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి 65 వేల రూపాయలు ఇస్తానని సభాముఖంగా చెప్పారు. ఈ మొత్తాన్ని వారి బ్యాంక్ అకౌంట్‌ల్లో వేసి వాటితో ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. అదే విధంగా ఈ పది కుటుంబాల్లో ఒక్కరినైనా డాక్టర్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత చదువులు చదువుకునేలా వారిలో అవగాహన కల్పించి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. కలెక్టర్ ప్రకటనతో సభకు వచ్చిన స్థానికులు హర్షద్వానాలు తెలిపారు.

## మావోయిస్టు అగ్రనేతల లొంగుబాటు



**కృష్ణా జిల్లా :** 34 సంవత్సరాలుగా మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా ఉన్న కమలేష్ అరుణ దంపతులు ఏపీ డీజీపీ హరీష్ గుప్తాసమక్షంలో లొంగిపోయారు. వీరు కృష్ణా జిల్లా పోరంకి ప్రాంతానికి చెందిన వారు. కమలేష్ పై ఏపీలో రూ.20లక్షల రివార్డుతో పాటు అరుణపై రూ.5 లక్షల రివార్డు కూడా ఉంది. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాల నేపథ్యంలో ఉద్యమానికి స్వస్తి చెప్పి, జనజీవన స్రవంతిలో కలిసేందుకు వీరు ముందుకొచ్చారు. వీరితో పాటు మరో 13మంది మావోయిస్టులు 13 కూడా డీజీపీ ముందు లొంగిపోయారు. వీరి వద్ద నుండి పోలీసులు భారీ ఆయుధ డంప్ ను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద ఎత్తున ఆయుధ, మందు సామాగ్రితో పాటు కీలక సమాచార వ్యవస్థను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరికి తక్షణ సహాయంగా బీజేపీ హరీష్ గుప్తా సుమారు రూ.22 లక్షల నగదు చెక్కుల రూపంలో అందజేశారు.నక్సల్స్ కు ఏపీ డీజీపీ హరీష్ గుప్తా అల్టిమేటం..ప్రస్తుతం మావోయిస్టులకు ఆదరణ ఎక్కడా లేదని, తక్షణమే ఉద్యమంలో ఉన్న మావోయిస్టులందరూ లొంగిపోవాలని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ గుప్తా సూచించారు. అభివృద్ధి జరగాలంటే హింస ఏమాత్రం ఉండకూడదని, సమాజంలో హింసకు తావు లేదన్నారు. అవుట్ డేటెడ్ సిద్ధాంతాలతో ప్రజలను మధ్య పెట్టే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారందరూ జనజీవన స్రవంతిలో కలవాలని, వారిపై ఉన్న రివార్డుతో పాటు ఇంటి స్థలం ఉపాధి అవకాశాలు తప్పకుండా కల్పిస్తామని డీజీపీ హామీ ఇచ్చారు.

## ఏటీఎం చోరీ గ్యాంగ్ హల్ చల్



**ఆదిలాబాద్ జిల్లా :** మనకెవరికైనా డబ్బు అవసరం పడ్తే ఏం చేస్తాం? మన దగ్గర్లోని ఏటీఎంకి వెళ్ళి, కార్డు పెట్టి, పిన్ ఎంటర్ చేసి కావలసిన డబ్బు డ్రా చేస్తాం. ఆ ఏటీఎంలో ఉన్న, మన అకౌంట్ లో అందుబాటులో ఉన్న నిల్వను బట్టి డబ్బు డ్రా అవుతుంది. కానీ ఈ ప్రబుద్ధులకు ఏటీఎంల నుంచి డబ్బు డ్రా చేయాలంటే ఇవేమీ అవసరం లేదు. వాళ్ళ పనిముట్లు వాళ్లకుంటాయి. వాటిని ఉపయోగించి ఎంచక్కా ఏటీఎంల నుంచి డబ్బును ఊడ్చేస్తున్నారు. ఈ ఏటీఎం దొంగల కథా కమామిషూ తెలియాలంటే పూర్తి వవరాలు చదవండిగ్యాస్ కట్టర్లతో లాకర్స్ పగల కొట్టి రూ.14 లక్షలతో ఉడాయింపు. ఉమ్మడి ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో దొంగల ముఠా రెచ్చిపోయి ఎస్ బి ఐ ఏటీఎంకు భారీ మొత్తంలో కన్నం వేసి ఊడాయించిన ఘటన కలకలం రేపింది. ఆదిలాబాద్ పట్టణం రాంనగర్ కాలనీ ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఎస్ బిఐ బ్యాంకు ప్రాంగణంలోని ఏటీఎంలో శనివారం ఉదయం దొంగల ముఠా చొరబడి తమ ఆనవాళ్లు చిక్కకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ముందుగా సిసి కెమెరాల కు బ్లాక్ స్ప్రే కొట్టి ఆ తర్వాత గ్యాస్ కట్టర్ల సాయంతో లాకర్ ను చాకచక్యంగా పగలగొట్టి అందులో నిల్వ ఉన్న రూ. 14లక్షల నగదుతో ఉడాయించారు. ఏటీఎంలలో చోరీలకు పాల్పడే అంతరాష్ట్ర ముఠా అతి తెలివిగా వ్యవహరించి దొంగతనం చేసి పారిపోయినట్టు తెలుస్తోంది.బ్యాంకులకు నాలుగో శనివారం సెలవు దినం, మరుసటి రోజు ఆదివారం రావడంతో ఏటీఎంలో పెద్ద మొత్తంలో డబ్బు జమ చేస్తారని భావించి దొంగల గ్యాంగ్ పథకం ప్రకారమే ఏటీఎంకు కన్నం వేసినట్టు తెలుస్తోంది. అక్కడ బ్యాంకు, ఎటిఎం ఉన్నప్పటికీ వాచ్ మెన్ లేకపోవడం చోరీ జరగడానికి కారణమని తెలుస్తోంది. ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కర్రె స్వామి, టూ టౌన్ సీఐ కరుణాకర్, మావల ఎస్ఐ అక్కడికి చేరుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు. ఏటీఎంకు కన్నం వేయడం ఇది రెండోసారి.. ఆదిలాబాద్ పట్టణ నడిబొడ్డున సరిగ్గా నాలుగేళ్ల కిందట బీహార్ రాష్ట్రానికి చెందిన దొంగల ముఠా ఒక జువెలరీ షాప్ కు, మరో ఏటీఎంలో చొరబడి రూ.20 లక్షల నగదును దోచుకెళ్లారు. అప్పట్లో ఈ చోరీ ఘటన సంచలనం రేపింది. ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను పట్టుకుంటామని డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.

# థాయ్-కంబోడియా సరిహద్దుల్లో ఘర్షణలు

## తీవ్రతరం ఇండియన్ ఎంబసీ కీలక అడ్వైజరీ


**థాయ్‌లాండ్ :** కంబోడియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. సరిహద్దుల పొడవున అనేక ప్రాంతాల్లో ఇరుదేశాలకు చెందిన సైనికుల మధ్య భీకర ఘర్షణలు చెలరేగాయి . ఈ భీకర ఘర్షణల్లో ఓ థాయ్ సైనికుడితోసహా 16 మంది మరణించారు. 15 మంది సైనికులతోసహా 46 మంది గాయపడ్డారు. సరిహద్దుల నుంచి 1.38 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు థాయ్ సైన్యం ప్రకటించింది. ఇరు దేశాల సైనికుల దాడులతో సరిహద్దు ప్రాంతాల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. థాయ్‌లాండ్‌తో కొనసాగుతున్న సైనిక ఘర్షణ నేపథ్యంలో కంబోడియాలోని భారత రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ జారీ చేసింది. థాయ్-కంబోడియా సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కంబోడియాలో నివసిస్తున్న భారత ప్రజలు సరిహద్దులవైపు ప్రయాణించొద్దని సూచించింది. ఏదైనా అవసరమైతే రాయబార కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొంది. ఇందుకోసం హెల్ప్‌లైన్ నంబర్‌లను కూడా



పంచుకుంది. ఏదైనా అవసరమైతే o855 92881676 నంబర్‌ను సంప్రదించాలని సూచించింది. లేదంటేకు మెయిల్ చేయొచ్చని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. గురువారం తెల్లవారుజామున ప్రారంభమైన ఘర్షణలు శుక్రవారానికి ఉధృతం కాగా రెండు దేశాలు తగ్గేందుకు ఏమాత్రం సిద్ధంగా లేవు. వాతావరణం ఇరు దేశాలు తమ రాయబారులను పరస్పరం బహిష్కరించాయి. తాజా పరిస్థితులు నేపథ్య ంలో కంబోడియా సరిహద్దుల్లోని 8 జిల్లాల్లో ఎమర్జెన్సీ విధించిన థాయ్‌లాండ్. వాతావరణం ప్రభావిత ప్రాం తాల్లో మార్షల్ లా కూడా విధించింది. సంక్షోభంపై చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశానికి పిలుపునిచ్చింది. అమెరికా, చైనా, ఆసియన్ ప్రస్తుత అధ్యక్షురాలు మలేషి యాతోసహా అంతర్జాతీయ జోక్యాన్ని థాయ్‌లాండ్ వ్యతిరేకించింది.

# టెర్మినల్ 2 వద్ద బాంబు అమర్చాం

## ముంబై ఎయిర్‌పోర్ట్‌కు వరుస బాంబు బెదిరింపులు



**ముంబై :** దేశంలో వరుస బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా ముంబై ఎయిర్‌పోర్ట్‌కు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. శనివారం ఉదయం ముంబై పోలీసులకు ఫోన్ చేసిన ఆగంతకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పేలుడు సంభవిస్తుందంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. విమానాశ్రయం టెర్మినల్ 2 వద్ద బాంబు అమర్చామని, త్వరలో పేలుతుందంటూ ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు మూడు వేర్వేరు నంబర్ల నుంచి ఫోన్‌కాల్స్ వచ్చాయి. బెదిరింపు ఫోన్‌కాల్స్‌తో అప్రమత్తమైన పోలీసులు భద్రతా చర్యలు ముమ్మరం చేశారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఎయిర్‌పోర్ట్ వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. అయితే, గంటల తరబడి తనిఖీలు చేసినా ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అస్సాం-పశ్చిమ బెంగాల్ సరిహద్దు సమీపంలో యాక్టివ్‌గా ఉన్న మొబైల్ నంబర్ల నుంచి ఈ కాల్స్ వచ్చినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీంతో కాల్ చేసిన వారిని గుర్తించేందుకు, బెదిరింపుల వెనుక ఉన్న ఉద్దేశాన్ని తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# మాజీ సీఎం ఈపీఎస్ సరికొత్త పంథా

**చెన్నై:** రాష్ట్ర ఓటర్లను ఆకట్టుకునేలా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి 'దోపిడీలు-దొంగలు', 'సత్యం కోసం-స్వేచ్ఛ కోసం'అనే కొత్త ప్రచార పథకానికి శ్రీకారం చుట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రప్రజలకు ఇచ్చిన హామీల్లో డీఎంకే ప్రభుత్వం 99 శాతం నెరవేర్చకుండా ప్రజలకు మొండి చెయ్యి చూపించిందన్న పదాలతో కూడిన లోగోను ఆయన ఆవిష్కరించారు. 2026 అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ప్రజలను కలుసుకుని డీఎంకే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ఈ నెల 7న కోవై జిల్లా మేట్టుపాళయం నుంచి తన ప్రచార యాత్ర ప్రారంభించిన ఈపీఎస్ ప్రస్తుతం పుదుకోట జిల్లాల్లోని నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఇచ్చిన 525 హామీల్లో నెంవేర్చని 10 హామీల గురించి ప్రజలకు వివరించేలా రూపొందించిన లోగోను పుదుకోట రోడ్‌షోలో ఆవిష్క రించారు. అనంతరం తాను చేపట్టిన వినూత్న ప్రచారం గురించి ప్రజల కు



వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చేపట్టిన 'మక్కలై కాప్పోం-తమిళగత్తై మీడ్పోం' ప్రచారం ప్రజల అండదండలు, మిత్రపక్షాల మద్దతుతో విల్లుపురం, కడ లూరు, పెరంబలూరు, అరియలూరు, తిరువారూర్, నాగపట్నం, తంజావూరు జిల్లాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయవంతంగా సాగిందన్నారు. గత అన్నాడీఎంకే ప్రభుత్వ హ యాంలో విద్యార్థులకు ల్యాప్‌ట్యాపలు పంపిణీ చేశామని, అదే విధంగా ఉన్నత విద్యలో చేరి చదువుకునేందుకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేయించామని, అయితే ఈ నాలుగేళ్ళలో డీఎంకే ప్రభుత్వం ఆ పథకాలను నిలి పివేసిందన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన సీఎం స్టాలిన్ ప్రభుత్వం సొంత తోటల్లో నిర్మించుకునే ఇళ్లకు కూడా అనుమతి పొందాలని, లేనిపక్షంలో వాటికి సీలు వేయాలని ఆదేశాలివ్వడం, సరికాదని, ఇప్పటివరకు ఆచరణలో లేని ఈ సంఘటనపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రిసీడియం కార్యదర్శి, మాజీ మంత్రి, పుదుకోట ఎమ్మెల్యే డా. సి. విజయ్‌భాస్కర్, మాజీఎమ్మెల్యే నెడుంచెళియన్‌లతో పాటు యువజన, కార్మిక తదితర విభాగాలకు చెందిన నిర్వాహకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

# మావోయిస్టులకు ఎదురుదెబ్బ

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు హతం



**రాంచీ:** భద్రతా బలగాల కౌంటర్ ఇన్సర్జెన్సీ ఆపరేషన్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జారా?ండ్ లోని గుమ్లా జిల్లా ఘాగ్రా అడవుల్లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య శనివారం ఉదయం జరిగిన ఎదురెదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. వీరిని నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) చీలిక వర్గమైన జారా?ండ్ జన్ ముక్తి పరిషత్ (జేజేఎంపీ)కి చెందిన వారిగా గుర్తించిట్టు అధికారులు తెలిపారు. ఆపరేషన్ కొనసాగుతున్నందున పూర్తికాగానే మరిన్ని వివరాలు తెలియజేస్తామని జారా?ండ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఆపరేషన్స్) మిచెల్ ఎస్ రాజ్ చెప్పారు. ఘాగ్రా అడవుల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారనే ఇంటెలిజెన్స్ సమాచారంతో జారా?ండ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కూడిన భద్రతా బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. బలగాల రాకను గుర్తించిన మావోయిస్టులు కాల్పులకు దిగడంతో ఇరువైపులా సుదీర్ఘంగా కాల్పులు చోటుచేసుకున్నాయి. భద్రతా బలగాల వైపు ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్టు సమాచారం లేదు. కాగా, బొకారో జిల్లాలో పది రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం శనివారంనాడు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. జూలై 16న గోమియా పోలీస్ స్టేషన్ పరిధిలోని బిరహెూడేరా అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రూ.5 లక్షల రివార్డు ఉన్న ఒక మావోయిస్టుతో పాటు సీఆర్‌పీఎఫ్ జవాను ఒకరు మృతిచెందారు. ఎదురుకాల్పుల్లో దురదృష్టవశాత్తూ ఒక పౌరుడు కూడా మరణించాడు.

# సిద్ధరామయ్య, డీకే ప్రత్యేక అధికారుల మధ్య బాహాబాహీ

**న్యూఢిల్లీ:** ముఖ్యమంత్రి మార్పు జరగనుందనే ప్రచారం కర్ణాటకలో ఓవైపు వేడి పుట్టిస్తుంటే.. తాజగా ఢిల్లీలోని కర్ణాటక భవన్‌లో మరో కీలక ఘటన వెలుగుచూసింది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ల ప్రత్యేక అధికారులు ఘర్షణకు దిగినట్టు తెలుస్తోంది. సిద్ధరామయ్య అసిస్టెంట్ రెసిడెంట్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ సి. మోహన్ కుమార్, డీకే శివకుమార్ ప్రత్యేక అధికారి హెచ్. ఆంజనేయ మధ్య మాటల యుద్ధం దాడులకు దారితీసిందని తెలుస్తోంది. తనపై మోహన్ కుమార్ షూతో దాడి చేసినట్టు ఆంజనేయ ఆరోపించారు. రెసిడెంట్ కమిషనర్ ఇంకోంగ్లా జమీర్‌కు ఆంజనేయ ఫిర్యాదు చేయడం, మోహన్ కుమార్‌పై చర్య తీసుకోవాలని కోరడంతో ఈ విషయం వెలుగుచూసింది. 'నన్ను షూతో కొట్టారు. నా గౌరవానికి, ప్రతిష్ఠకు భంగం కలిగించారు.



ఆయన (కుమార్)పై క్రిమినల్ విచారణ జరిపించండి' అని ఆంజనేయ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, తనకు ఫిర్యాదు అందిన విషయం నిజమేనని జమీర్ ధ్రువీకరించారు. జూలై 22న ఫిర్యాదు అందిందని, అందుకు అనుగుణంగా చర్చలు తీసుకుంటామని చెప్పారు. గ్రూప్-బి అధికారి అయిన ఆంజనేయ తన ఫిర్యాదులో తన విధులను ఒక క్రమపద్ధతిలో కుమార్ అడ్డుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఆఫీసు ఛాంబర్‌లో అందరి కళ్లముందు చెప్పుతో కొడతానని బెదిరించినట్టు తెలిపారు. ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న తాను వ్యక్తిగత భద్రతపై ఆందోళన చెందుతున్నట్టు చెప్పారు. తనకు ఏదైనా జరిగితే దానికి కుమార్ బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా కుమార్ సర్వీస్ రికార్డులు చూస్తే ఎంఎం జోషిని కొట్టారని, అధికారులకు ఏమాత్రం ఆయన గౌరవం ఇవ్వడని, సీఎం స్పెషల్ ఆఫీసర్ అనే ఇగో ఆయనకు ఉందని ఆరోపించారు.

# జర్నలిస్టులకు పెన్షన్ పెంచిన సీఎం



**పాట్నా:** అర్హులైన జర్నలిస్టులకు బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ శుభవార్త చెప్పారు. 'బిహార్ పత్రకార్ సమ్మాన్ పెన్షన్ స్కీమ్' కింద అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 6,000 నెలసరి పెన్షన్‌ను రూ. 15,000కు పెంచుతున్నట్టు ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ. 3,000 నెలవారీ పెన్షన్‌ను రూ. 10,000కు పెంచినట్టు తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. పాత్రికేయుల పాత్ర కీలకంప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, సీనియర్ సిటిజన్లు, ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ. 400 నుంచి రూ. 1,100కు పెంచినట్టు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. అయితే జూలై బిల్లు నుంచే వినియోగదారులు లబ్ధి పొందుతారని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కోటి ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం ఇటీవల ప్రకటించారు

# టీఆర్‌ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించిన అమెరికా

## ఎలాంటి అభ్యంతరం లేదన్న పాక్




**పహల్గాం :** ఉగ్రదాడికి పాల్పడిన పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను అగ్రరాజ్యం అమెరికా ఉగ్రసంస్థగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, అమెరికా నిర్ణయంపై పాక్ తాజాగా స్పందించింది. టీఆర్‌ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. ఈ మేరకు పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ వెల్లడించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో ఇషాక్ దార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాక్ మంత్రి మాట్లాడుతూ.. 'టీఆర్‌ఎఫ్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించే సార్వభౌమాధికారం అమెరికాకు ఉంది. యూఎస్ నిర్ణయంతో మాకు ఎలాంటి సమస్యా లేదు. వారి ప్రమేయం ఉందని ఆధారాలు ఉంటే అలా చేయొచ్చు. మేము స్వాగతిస్తాము' అని వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఇషాక్ దార్ పేర్కొన్నారు. అయితే, టీఆర్‌ఎఫ్‌కు లష్కరే తోయిబాకు ముడిపెట్టడం మాత్రం తప్పని స్పష్టం చేశారు. ఆ సంస్థను తాము కొన్ని సంవత్సరాల క్రితమే కూల్చేశామన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. బైసరాన్ వ్యాలీలో పర్యాటకులే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశం మొత్తాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ మారణహెూమానికి తామే బాధ్యులమని 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ప్రకటించుకున్న విషయం తెలిసిందే. ఈ దాడి తర్వాత టీఆర్‌ఎఫ్‌ను అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఇదీ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ చరిత్ర.. టీఆర్‌ఎఫ్.. ది రెసిస్టెన్స్ ఫ్రంట్ . ఇది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత ఇది ఆవిర్భవించింది. కశ్మీర్‌కు 2019 ఆగస్టులో ప్రత్యేక హెూదా ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలోనే ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పుట్టుకొచ్చింది. పాకిస్థాన్‌లోని కరాచీ కేంద్రంగా టీఆర్‌ఎఫ్ పనిచేస్తుంది. హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తోయిబాకి చెందిన ఉగ్రవాద కమాండర్లు ఈ సంస్థను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం ఎల్ఈటీకి అనుబంధంగా టీఆర్‌ఎఫ్ ఉగ్ర కార్యకలాపాలను కొనసాగిస్తున్నది. సాజిద్ జాట్, సజ్జద్ గుల్, సలీమ్ రెహ్మాని లాంటి వారు దీంట్లో నేతలుగా ఉన్నారు. వీళ్లంతా ఒకప్పుడు లష్కరే తీవ్రవాదులు. లష్కరేతో పాటు ఇతర ఉగ్ర గ్రూపుల నుంచి దృష్టి మళ్లించేందుకు తాజా దాడుల్ని తాము చేస్తున్నట్లు టీఆర్‌ఎఫ్ చెప్పుకుంటోందని వాదనలు వినిపిస్తున్నాయి. సోషల్‌మీడియా ద్వారా సైకలాజికల్ మైండ్ గేమ్ పోస్టులు, వీడియోలతో యువతను ప్రభావితం చేయడం టీఆర్‌ఎఫ్ సభ్యులకు వెన్నతో పెట్టిన విద్య. అలా బ్రెయిన్ వాష్ అయిన యువతతో ఉగ్ర కార్యకలాపాలను సాగిస్తూ.. ఉగ్ర దాడులకు స్కెచ్ వేయడం టీఆర్‌ఎఫ్ పని.

# హెూంగార్డు పరీక్షలో స్పృహ కోల్పోయిన మహిళ, అంబులెన్స్‌లో సామూహిక అత్యాచారం




**పాట్నా, జులై 26:** బీహార్‌లోని బుద్ధగయా జిల్లాలో ఘోరం చోటుచేసుకుంది. హెూంగార్డు నియామక పరీక్షల్లో పాల్గొన్న 26 ఏళ్ల మహిళపై సామూహిక అత్యాచారం చోటుచేసుకుంది. ఫిజికల్ టెస్ట్ జరుగుతున్నప్పుడు కుప్పకూలి పోయిన సదరు యువతిని అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా సిబ్బంది అత్యంత నికృష్టంగా ప్రవర్తించారు. కదులుతున్న అంబులెన్స్‌లో ఆమెపై సామూహిక అత్యాచారం జరిపారు. ఇలా సదరు బాధిత యువతి ఆరోపిస్తుండటం ఇప్పుడు బీహార్ లో సంచలనంగా మారింది. బుద్ధి గయలోని బీహార్ మిలిటరీ పోలీస్ గ్రౌండ్స్ లో జరుగుతున్న హెూంగార్డు నియామక పరీక్షల సందర్భంగా జూలై 24న ఈ దాడి జరిగిందని సదరు యువతి ఆరోపిస్తోంది. నియామక పరీక్షల్లో భాగంగా శారీర దారుఢ్య పరీక్షను నిర్వహిస్తున్నప్పుడు ఆ మహిళ స్పృహ కోల్పోయింది అని పోలీసులు తెలిపారు. దీంతో పరీక్ష నిర్వాహకులు ఆమెను వెంటనే అక్కడ ఉంచిన అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించడానికి ఏర్పాట్లు చేశారు. అయితే, అంబులెన్స్ లోపల పలువురు వ్యక్తులు ఆమెపై అత్యాచారం చేశారని ఆ మహిళ ఆరోపించింది. దీంతో బాధిత మహిళ స్టేట్‌మెంట్ తీసుకుని, బోధ్ గయా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ విషయాన్ని దర్యాప్తు చేయడానికి సిట్, ఇంకా ఫోరెన్సిక్ బృందాన్ని నియమించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కొన్ని గంటల్లోనే, సిట్ ఇద్దరు అనుమానితులైన అంబులెన్స్ డ్రైవర్ వినయ్ కుమార్, అంబులెన్స్‌లో ఉన్న టెక్నీషియన్ అజిత్ కుమార్‌లను అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆ ఇద్దరు పోలీసుల అదుపులో ఉన్నారు. వారిని పోలీసులు విచారిస్తున్నారు. అందుబాటులో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ద్వారా వాహనం మార్గం, కాలక్రమాన్ని నిర్ధారిస్తూ దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు నమోదు చేసిన బాధిత మహిళ ఫిర్యాదు ప్రకారం.. ఫిజికల్ టెస్ట్ సమయంలో తాను స్పృహ కోల్పోయానని, ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో జరిగిన దానిపై తాను పాక్షికంగా మాత్రమే తెలుసుకున్నానని ఆ మహిళ పేర్కొంది. అంబులెన్స్ లోపల ఉన్న ముగ్గురు లేదా నలుగురు తనపై అత్యాచారం చేశారని చెప్పింది. తర్వాత పోలీసులకు, ఆసుపత్రి అధికారులకు దీనిపై ఫిర్యాదు చేసింది. కాగా, ఈ ఘటనపై లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) ఎంపీ చిరాగ్ పాస్వాన్ స్పందించారు. బీహార్‌లో శాంతిభద్రతల పరిస్థితిని పాశ్వాన్ విమర్శించారు. రాష్ట్ర పోలీసుల పనితీరును ఆయన ప్రశ్నించారు.

# ఈ ఆక్రమణను అడ్డుకోవాలని ఐరోపా దేశాలకు పిలుపు

**అమెరికా:** స్కాట్‌లాండ్ పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వలసలపై మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వలసల కారణంగా ఐరోపా పతనమవుతోందని అన్నారు. ఈ విషయంలో ఐరోపా దేశాలు దిద్దుబాటు చర్యలకు దిగాలని అన్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఐరోపా అనేదే ఉండదని హెచ్చ రించారు. ఈ దారుణ ఆక్రమణను ఐరోపా దేశాలు అడ్డుకో వాలని పిలుపునిచ్చారు. కొందరు నాయకులు వలసలను అడ్డు కునే ప్రయత్నం చేసినా వారికి తగిన గుర్తింపు రాలేదని అన్నారు. ఈ సందర్భంగా వలసలను అడ్డుకునేందుకు తను చేపట్టిన చర్యల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. అమెరికా-మెక్సికో సరిహద్దు గోడ గురించి గొప్పగా చెప్పుకున్నారు. 'గత నెలలో ఒక్కరు కూడా అమెరికాలోకి



కాలుపెట్టలేదు. అమెరికాలో ఉంటున్న అనేక మందిని వెనక్కు కూడా పంపించాము' అని ఆయన ఘనంగా చెప్పారు. ఐక్యరాజ్య సమితి 2020 నాటి గణాంకాల ప్రకారం, ఐరోపాలో 87 మిలియన్‌ల మంది అంతర్జాతీయ వలసదారులు నివసిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ట్రంప్ బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో సమావేశం కానున్నారు. ఆ తరువాత ఐరోపా పర్యటనలో భాగంగా యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్‌తో కూడా సమావేశమవుతారు. రెండో పర్యాయం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ట్రంప్ వలసలపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను వారి స్వదేశాలకు పంపించేందుకు వీలుగా దేశ చరిత్రలోనే అతిపెద్ద డిపోర్టేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా వేల మంది ఏలియన్స్‌ను అమెరికా నుంచి పంపేశారు. అయితే, ఈ చర్యలకు తీవ్ర ప్రతిఘటన మొదలైంది. అనేక మంది వలసదారులు వీధుల్లోకి వచ్చి ట్రంప్ చర్యలపై పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.

# భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా? !



చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొచ్చేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షాం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకోట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. కెసిఆర్ హైదరాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రలను బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్చలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్ధం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో బాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొన డానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించుకుంటాయి. ఇకపోతే జిహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. ఆనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్‌ఓ, వీఆర్‌ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్టయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబా ద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్‌ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయశాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జాల పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి.ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ఎ÷–లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణకు జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి.

# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

### భవిష్యత్ ముప్పను ఎదుర్కొనేలా వ్యూహం
### దళాలతో కలిపి ప్రత్యేంగా రుద్ర విభాగం
### సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై26:** పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు– భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు– జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు– ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు–చేసినట్లు– తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు– ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు– ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే–జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

# జూదంతో సర్వ నాశనం! ( ఆధ్యాత్మిక చింతన )



**తిరుమల,జూలై26:** చెడు వ్యసనాలను, దురాచారాలను ఏ సందర్భంలోనూ ఎవరూ ప్రోత్సహించ కూడదు. జూదం, వేట, స్త్రీ, మద్యపానం, దేశదిమ్మరితనం, నిద్ర... ఈ వ్యసనాలు కలిగిన ప్రభువులు శీఘ్రంగా వినాశనం చెందుతారని చాణక్యుడి సూక్తి. నిజానికి ఏ వ్యసనమైనా మనిషికి మేలు చేయదు. మనిషిలోని చెడుగుణాలు ఎప్పుడూ అతడి పతనానికే దారితీస్తాయి. ఋగ్వేదంలో ఎన్నో సూక్తులు ఉన్నాయి. వాటిలో అక్షసూక్తం అని ఒకటుంది. దాంట్లో జూదగాణ్ని ఉద్దేశించి వేదం 'ఓ జూదరీ, నీకు విలువ ఉండదు... నీ జూదం కారణంగా నీ సంతానానికి గౌరవం ఉండదు. నీకు బంగారం కూడా ఇనుప వస్తువులా కనిపిస్తుంది. జూదం కారణంగా మొత్తం కుటుంబాన్ని నాశనం చేసుకున్న నిన్ను బంధువులు, స్నేహితులు... అందరూ సంతలో అమ్మకానికి పెట్టిన బక్కచిక్కిన ముసలి గుర్రంలాగా చూస్తూ నవ్వుకుంటారు తప్ప– ఒక్కరూ సహాయం చేయడానికి ముందుకు రారు. మానుకో ఆ వ్యసనాన్ని, కాపాడుకో కుటుంబాన్ని' అంటుంది. ఎంత మంచిమాట అది! మద్యపాన సేవనం ప్రమాదం, అనారోగ్య హేతువే కాదు సంఘంలో పరువు ప్రతిష్ఠలను సైతం అది దిగజారుస్తుంది. అందుకే 'మనసు స్వభావం చంచలత్వం. కేవలం అభ్యాసం ద్వారానే దాన్ని నియంత్రించగలం అని గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశించాడు. నిత్యం బాహ్యవిషయాల వైపు పరుగులిడుతూ చెడు అలవాట్లకు బానిసైన మనసును సన్మార్గంలో పయనించేలా అభ్యాసం చేయాలి. మానసిక ప్రశాంతతను, బుద్ధిని, ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే దేన్నయినా సరే మనిషి విడిచిపెట్టాలి అన్నారు స్వామి వివేకానంద.


# ఆగని జాత్యహంకార బీభత్సం

అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జాతులు, తెగలు, కులాలు, మతాల మధ్య రానురాను వివక్ష, విద్వేషాలు పెచ్చుపెరిగిపోతున్నాయి. ఈ బీభత్సకాండకు గత శతాబ్ద కాలంలో ప్రపంచ వ్యాప్తంగా 6.20 కోట్ల మంది ప్రాణాలు కోల్పోయారని నివేదికలు చెబుతున్నాయి. ఈ విద్వేషం, జాత్యహంకారంపై వరల్డ్ వాల్యూ సర్వే పేరుతో మూడు దశాబ్దాలపాటు 80 దేశాల్లో అధ్యయనం నిర్వహించారు. ఈ దేశాల జాబితాలో అగ్రస్థానంలో జోర్డాన్ ఉండగా, రెండో స్థానంలో భారత్ ఉందని తేలింది. అయితే ఇటీవల ఆస్ట్రేలియాలో జాత్యహంకార సంఘటన సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. ఈనెల 19న మెల్‌బోర్న్‌లోని ఎసెండన్‌లో 29ఏళ్ల భారతీయ యువకుడు జన్‌ప్రీతిసింగ్ భార్యతో కలిసి ఓ డిన్నర్ పార్టీకి వెళ్లి ఇంటికి చేరుకున్నాక, కారు పార్కింగ్ చేస్తుండగా, నలుగురు దుండగులు దాడికి పాల్పడి, ఒంటిపై పెట్రోలు పోసి నిప్పంటించారు. ఈ నెల రెండో తేదీన ఆస్ట్రేలియాలోనే భారతీయ విద్యార్థి నితిన్ గార్గ్ హత్య సంఘటన మరువక ముందే ఈదాడి జరగడంతో అక్కడి భారతీయులు ఆందోళన చెందుతున్నారు. నితిన్ హత్యను ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా ఖండించింది. మెల్‌బోర్న్‌లోని బొరోనియాలో ఓ హిందూ ఆలయంపై గుర్తు తెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాశారు. అదే ప్రాంతంలోని ఆసియన్లు నడిపే హోటళ్లపై కూడా ఇలాంటి విద్వేషపూరిత రాతలే రాసినట్టు స్థానిక మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. గత ఏడాది జూన్‌లో ఆస్ట్రేలియాలో సుమారు 30 మంది భారతీయులపై దాడులు జరిగాయి. వీటిలో ఎక్కువ శాతం జాతివివక్షకు సంబంధించినవే. జాత్యహంకారంలో అమెరికా కూడా ఏం తక్కువ కాదు. అమెరికాలో నల్లజాతి హక్కుల కోసం పోరాడి 1968లో ఒక జాత్యహంకారి తూటాలకు మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ బలైన విషాద సంఘటన ప్రపంచాన్నే కుదిపివేసింది. ఆ హత్యకు సంబంధించిన సుమారు 2.4 లక్షల పేజీల సమాచారాన్ని అమెరికా ప్రభుత్వం ఇటీవల బహిరంగ పర్చడం ప్రశంసనీయమే అయినా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలనలో జాతి విద్వేషం మాసిపోలేదు.గూఢ చర్యానికి పాల్పడుతున్నారని, అమెరికా దేశ మేధోసంపత్తిని కాజేసి చైనాకు అందజేస్తున్నారని నిరాధార ఆరోపణలతో వెయ్యిమందికి పైగా చైనా విద్యార్థుల వీసాలను ట్రంప్ రద్దు చేయడం తెలిసిందే. అలాగే గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి భారీ టెక్ కంపెనీలు ఇక నుంచి భారతీయులను నియమించుకోకూడదని, అమెరికన్లకే ప్రాధాన్యం ఇవ్వాలని హెచ్చరించడం జాత్యహంకారానికి ఒక ఉదాహరణ కాదా! అమెరికాలోని చాలా




భారీ టెక్ కంపెనీలు చైనాలో కంపెనీలు నిర్మిస్తూ భారతీయ ఉద్యోగులను నియమించుకుంటున్నారని, ఐర్లాండ్‌ను అడ్డంపెట్టుకుని తక్కువ లాభాలు చూపిస్తూ స్వేచ్ఛను అనుభవిస్తున్నాయని కూడా ట్రంప్ తన విద్వేషాన్ని వెళ్లగక్కుతున్నారు. న్యూజెర్సీలోని ఎడిసన్ మేయర్ పదవికి పోటీ పడుతున్న భారత సంతతి అభ్యర్థులు జాతి విద్వేషాన్ని చవిచూశారు.ప్రచారం కోసం ఏర్పాటు చేసిన సైన్‌బోర్డులపై కొందరు దుండగులు స్వస్తిక్ గుర్తుతోపాటు నెవర్ ఇన్ ఎడిసన్ అంటూ విద్వేషపూరిత రాతలు రాశారు. ఇక మన భారతదేశం పరిస్థితి పరిశీలిస్తే జాత్యహంకారం, విద్వేష సంఘటనలకు కొదువ లేదు. దీనికి ఇప్పటికీ రావణ కాష్టంలా రగులుతున్న మణిపూర్ హింసాకాండే ఉదాహరణ. మైనారిటీ కుకీలకు, మెజార్టీ మెయితీలకు మధ్య గత రెండేళ్లుగా విద్వేషాలు భగ్గుమంటున్నా కేంద్రం చూసీచూడనట్టు వ్యవహరించడం శోచనీయం. దేశంలో ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దళితులపై దౌర్జన్యాలు, అత్యాచారాలు జరగడం మామూలైపోయింది. జాతీయ దళిత ఉద్యమం, దళిత మానవ హక్కుల జాతీయ ప్రచార ఉద్యమం ఉమ్మడిగా నిర్వహించిన సర్వేలో 2009 2018 మధ్యకాలంలో దేశంలో దళితులపై అమానుష సంఘటనలు 6% పెరిగాయని వెల్లడైంది.2019 ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్‌లో కుర్చీలో కూర్చుని వివాహ భోజనం చేసిన 21ఏళ్ల దళిత వ్యక్తిని అగ్రవర్ణస్థులు చితకబాదారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో ఉత్తరప్రదేశ్ హత్రాస్ జిల్లా లోని బూల్గరీ గ్రామంలో 20 ఏళ్ల దళిత మహిళను నలుగురు అగ్రవర్ణస్తులు సామూహిక అత్యాచారం చేసి చంపేశారు. 2020 లోనే దేశ రాజధాని ఢిల్లీలో తొమ్మిదేళ్ల దళిత బాలికపై హత్యాచారం చేసి కుటుంబానికి తెలియకుండానే దహనక్రియ జరిపించే దారుణం ఎవరూ మర్చిపోరు.2009 18 లో దళితులపై అత్యాచారాల నిరోధ చట్టం కింద నమోదైన కేసుల్లో సగటున 88.5 శాతం కేసులు అపరిష్కృతంగానే ఉన్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇక అన్యమతాలవారిపై ఏదో ఒకసాకుతో దాడులు జరుగుతు ఒడడం పరిపాటి అయింది. జాతి వివక్ష, విద్వే షాల దేశాల జాబితా లో మనదేశం జోర్డాన్ తరువాత రెండో స్థానంలో ఉందని నివేది కలో తేలడంపై ఆశ్చర్యపోనవసరం లేదు.

## గోకుల తిరుమల పారజాత గిరి ఆలయ గిరిప్రదక్షిణ ప్రారంభించిన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్



**ఏలూరు జిల్లా** : జంగారెడ్డిగూడెంలో ఘనంగా ప్రారంభమైన గోకుల తిరుమల పారి జాత గిరి ఆలయ గిరిప్రదక్షిణ గిరి ప్రదక్ష ణ ప్రారంభించిన శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి గిరిప్రదక్షిణ కార్యక్రమం లో పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్, మాజీ నర్సాపు రం పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగ అరాజు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డి గూడెం పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలపూడి సెల్ ఫోన్ అసోసియేషన్ ఎన్నికలు



**ఏలూరు జిల్లా :** ఏలూరు జిల్లా చింతలపూడి మండలం సెల్ ఫోన్ అసోసియేషన్ .యూనియన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ ని ఎన్ను కోవడం జరిగింది. యూనియన్ ప్రెసి డెంట్ గా. మూర్తి మొబైల్ వరల్డ్ షాప్ అధినేతా .సత్యనారాయణ మూర్తి .వైస్ ప్రెసిడెంట్ గా. దాస్ మొబైల్ షాప్.దాసు గారు .సెక్రటరీ.గా శ్రీకృష్ణ మొబైల్.మధు .ట్రెజరీ గా.ఓం శ్రీ దేవి మొబైల్ షాప్.ఓం ప్రకాష్ .గౌరవ అధ్యక్షులగా రాధాకృష్ణ ఎంటర్ప్రైజ్ అధినేతా .చిన్న సభ్యు లు ఫోరూక్ .అబిద్ జానీ మల్లికార్జున్ .శివ .రతన్ లాల్ శ్రీను .చందు ..పాలుగున్నారు..

## చింతలపూడిలో వేగ జ్యూవెలర్స్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం



**ఏలూరు జిల్లా :** చింతలపూడిలో వికేయం ఫంక్షన్ హాల్ వేగ జ్యువెలర్స్ రెండు రోజుల పాటు నిర్వహి ంచనున్న ఎగ్జిబిషన్ ప్రారంభించిన చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్ సతీమణి విజయ సొంగా, ఆమెతో పాటు వేగా జూలరీస్ సిబ్బంది యాజమాన్యం పాల్గొన్నారు.

## రంప: అత్యవసర మందులను సిద్ధంగా ఉంచండి



**అల్లూరు** : రంపచోడవరం మండలం సీతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఐటిడిఏ పిఓ కట్ట సింహాచలం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాలుపడుతున్నందున ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. రంపచోడవరం డివిజన్లో అన్ని ఆసుపత్రులలో ముందుగా అత్యవసర మందులు ఇండెంట్ ద్వారా తెచ్చుకొని సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యులకు సూచించారు. రోగులకు అన్ని వైద్య పరీక్షలు ఉచితంగా చేయాలన్నారు.

## రంపచోడవరం : లొంగిపోయిన మావోయిస్టు సభ్యురాలు




**అల్లూరి జిల్లా** మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలతో విసుకుపోయి కొవ్వాసి దేవి అలియాస్ సుమిత్ర అనే మావోయిస్టు సభ్యురాలు జనజీవన స్రవంతిలో కలిసిపోయిందని రంపచోడవరం ఎస్పీ జగదీష్ ఆడహల్లి శుక్రవారం తెలిపారు. దేవే పలు దాడుల్లో పాల్గొన్నట్లు చెప్పారు. అయితే పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి, మావోయిస్టులకు ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడంతో లొంగిపోయినట్లు పేర్కొన్నారు. లొంగిపోయిన దేవాకు రూ. 1 లక్ష రివార్డ్ సౌకర్యాలు అందుతాయి అన్నారు.

## రోగులకు మంచి ఆహారం అందడం లేదు



**అల్లూరి** : రంపచోడవరం ఏరియా ఆసుపత్రి ఎమ్మెల్యే శిరీష దేవి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు నాణ్యమైన ఆహారం అందడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని ఆమె అన్నారు. ఈ విషయాన్ని ఉన్నతి అధికారుల దృష్టికి తీసుకు వస్తానన్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. వైద్య సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సకాలంలో వైద్యం అంద చేయాలన్నారు.

# పిల్లల జీవితాల్లో అత్యంత కీలక భూమిక అమ్మనాన్నలదే !

**(27 జూలై "నేషనల్ పేరెంట్స్ డే" లేదా "జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం" సందర్భంగా)**

"మాతృదేవోభవ, పితృదేవోభవ" అంటున్నది హిందూ సమాజం. అమ్మ లేనిదే జన్మ లేదు.నాన్న లేనిదే లోక జ్ఞానం కలగదు. అమ్మ బుడిబుడి అడుగులు వేయిస్తే, నాన్న బిడ్డ చేయి పట్టి లోకాన్ని పరిచయం చేస్తాడు. అమ్మ నాన్నలే ఆది దేవతలు. శిశువుకు తొలి గురువు అమ్మ అయితే రెండవ గురువుగా నాన్న నిలుస్తాడు.పిల్లల్ని కనడానికి ముందు నుంచే అమ్మనాన్నలు సంతాన వృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేస్తారు. గర్భం దాల్చిన అమ్మ నవ మాసాలు కడుపులో బిడ్డను మోసి, పోషించి, ప్రసవ వేదనను అనుభవించి,బిడ్డను కని,తను పునర్జన్మను పొంది మురిసి పోతుంది. శిశు దశ నుంచి పెరిగే ప్రతి క్షణం నాన్న పాత్రతో పాటు త్యాగం అనన్యసామాన్యంగా ఉంటుంది. అమ్మ నాన్నలకు పిల్లలే ప్రపంచం, వారి అభివృద్ధే ఆనందం, వారి నవ్వులే తమ అంతిమ లక్ష్యం అని మనకు తెలుసు. తల్లితండ్రు లు అయ్యే వరకు అమ్మనాన్నల పాత్ర మనకు పూర్తిగా అవగతం కాదు.

**జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం:**

నేటి డిజిటల్ యుగంలో పిల్లలకు, తల్లితండ్రులకు మధ్య ఏవో తెలియని తెరలు అడ్డుపడుతున్నాయి. తల్లితండ్రులు పిల్లలతో గడపడానికి విలువైన సమయమే సన్నపూసైంది. తల్లిదండ్రుల ప్రాధాన్యాన్ని గ్రహించి, వారితో జీవితకాలం చేతిలో చేయి వేసి నడవడం, పిల్లలతో తల్లిదండ్రుల సంబంధాలు బలపడడం, జీవిత చరమాంకంలో తల్లితండ్రులకు ఆసరాగా ఊతకర్ర వలె నిలవడం అనే లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి ఏట నాలుగవ ఆదివారం, అనగా 27 జూలై 2025 రోజున "నేషనల్ పేరెంట్స్ డే లేదా జాతీయ తల్లితండ్రుల దినోత్సవం" పాటించడం 1995 నుంచి ఆనవాయితీగా మారింది. తల్లితండ్రులు పంచే బేషరతు ప్రేమ, పెంపకంలో చూపే ప్రత్యేక శ్రద్ధ, పిల్లల ఎదుగుదలలో చూపే అలుపెరుగని తపనలకు ప్రత్యామ్నాయం లేదు. పిల్లలు ఎదిగిన తర్వాత తమ తల్లితండ్రులను అక్కున చేర్చుకొని, ఊత కర్రగా మారి, వారి ఆయురారోగ్యాలకు మనస్ఫూర్తిగా దోహదపడాలి, అమ్మానాన్నల రుణం కొంతైనా తీర్చుకునే ప్రయత్నాలు చేయాలి.

**పేగు బంధం పరమ పవిత్రం:**

తల్లి ప్రత్యక్ష పేగు బంధం పరమ పవిత్రం. తండ్రి తెర వెనుక త్యాగాలు పిల్లల ఎదుగుదలకు మూల స్థంభాలు. జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం రోజున తమ జన్మ ప్రదాతలను తగు రీతిలో దైవ సమానంగా సన్మానించుకోవాలి. కుటుంబ పెద్దలుగా తల్లితండ్రులు తమ పిల్లలకు జీవితకాలం పాటు రక్షణ గొడుగులు. కుటుంబానికి ఇల్లు తండ్రి అయితే ఆ ఇంటి దర్వాజకు ఆకు పచ్చ తోరణం, గడపకు పసుపు పారాణి లాంటి శుభం అమ్మ అవుతుంది. 2025 జాతీయ తల్లితండ్రుల దినం వేదికగా ఎదిగిన పిల్లలకు తల్లితండ్రులను చూసుకునే బాధ్యతలను వివరించడం జరగాలి. తల్లితండ్రులు పిల్లలకు భావోద్వేగ మద్దతు, అవసర పోషణను అందించడం, ఉజ్వల భవితకు బాటలు వేయడం, లోక జ్ఞానాన్ని అందించడం, సంస్కారాలను నూరి పోయడం, క్రమశిక్షణ కల్పించగలగడం లాంటి ప్రధాన అంశాలపై దృష్టి పెడతారు. వృద్ధ తల్లిదండ్రులు పిల్లల నుండి ఆప్యాయతను మాత్రమే కోరుకుంటారని నేటి యువత తెలుసుకోవాలి. పిల్లల శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక అభివృద్ధికి అమ్మానాన్నలు హద్దులు లేని మద్దతు ఇస్తారు. పిల్లల కనీస అవసరాలను తీర్చడం, విద్యాబుద్ధులు నేర్పించడం, సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం, నైతిక శిక్షణను ఇవ్వడం, ప్రోత్సాహ స్ఫూర్తిని అందించడం, వివిధ సమయాల్లో అవసర సహాయం చేయడం, అవ్యాజమైన ప్రేమ - అనంతమైన ఆప్యాయతలను పంచడం, మానవ సంబంధాలను ఏర్పరచడం లాంటి గురుతర బాధ్యతలను తల్లిదండ్రులు స్వచ్ఛందంగా, తమ జీవిత ఏకైక లక్ష్యంగా తీసుకుంటారు. అలాంటి అమ్మానాన్నలను ఎదిగిన పిల్లలు చక్కగా, గౌరవంగా, భాద్యతగా, ఆప్యాయంగా చూసుకోవడం, వారి త్యాగాలకు ధీటుగా పిల్లలు తిరిగి రుణం తీర్చుకోవడం కనీస కర్తవ్యం అని తెలుసుకొని మసలు కోవాలి. అమ్మానాన్నలను ఆది దేవతలుగా భావించాలి, వారి రుణాన్ని కొంతైనా తీర్చుకునే విశ్వ ప్రయత్నం చేయాలి.

హేపీ నేషనల్ పేరెంట్స్ డే !

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## ఉంగుటూరు నియోజకవర్గం,సుపరిపాలనలో తొలి అడుగు

**ఏలూరు జిల్లా** ఉంగుటూరు నియోజకవర్గం గణపవరంలో ఆప్కాబ్ చైర్మన్ మరియు ఏలూరు డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు గారి అధ్యక్షతన జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌ శ్రీ వ్యవసాయశాఖ మరియు కోఆపరేటివ్ శాఖా మాత్యులు కింజరపు అచ్చెన్నాయుడు గారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ, ఎం ఎల్ సి పేరాబత్తుల రాజశేఖర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి గారు, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు(బాబ్జి) మరియు ఉంగుటూరు బిజెపి ఇంచార్జ్ శరణాల మాలతీరాణి గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడూ గారిని ఘనంగా సత్కరించిన ఉంగుటూరు నియోజకవర్గ తెదెపా శ్రేణులు మరియు కూటమి కుటుంబ సభ్యులు. అనంతరం గణపవరం గ్రామం



వెలమపేటలో ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ కూటమి పాలనలో సాధించిన విజయాలను అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరియు రాబోయే రోజుల్లో అమలు



చేయనున్న హామీలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించింది.

## అనంతపురం నియోజకవర్గానికి దగ్గుపాటి ప్రసాద్ లాంటి ఎమ్మెల్యే చాలా అవసరం సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**అనంతపురం** :అనంతపురం నియోజవర్గ ప్రజలకు దగ్గుపాటి లాంటి ఎమ్మెల్యే చాలా అవసరమని ప్రజలంతా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని పార్టీ సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటితో కలిసి తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న సోమిశెట్టి సుపరిపాలన కార్యక్రమంలో అనంతపురంని పార్లమెంట్ లోనే నెంబర్ 1గ నిలిపారు పార్టీ కోసం, ప్రజల కోసం ఎమ్మెల్యే దగ్గుపాటి ఎంతో కష్టపడుతున్నారని ప్రజలకు ఏం చేయాలి, నగరాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్న తపన దగ్గుపాటిలో ఉందని తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలకు విశ్వాసం ఏర్పడిందని మా కోసం పని చేసే ముఖ్యమంత్రి వచ్చాడని అంటున్నారని జగన్




రెడ్డి మాత్రం రాష్ట్రాన్ని అగ్నిగుండంలా చేయాలని చూస్తున్నారని అరాచకవాది మిథున్ రెడ్డి లిక్కర్ కేసులో అరెస్ట్ అయ్యాడని




రాష్ట్రంలో జరిగిన అవినీతికంతా బాస్ జగన్ రెడ్డేసోమిశెట్టి వెంకటేశ్వర్లు

## సింగనమల క్రాస్ లో శ్రావణ మాసం మొదటి శనివారం అన్నదానం

**అనంతపురం** :శింగనమల క్రాస్ మరువ కొమ్మ దగ్గర శ్రావణ మాసం మొదటి వారం ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామి వారి భక్తులు శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల చెరువు సర్కిల్, సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన భక్తులు, జె.రామ్ చరణ్ యాదవ్ ఈ సందర్భంగా వారు పత్రికా ప్రకటనలో తెలియజేస్తూ ప్రతి శనివారము ఋషి శృంగా మహాముని వారి పేరు మీద అన్నదాన కార్యక్రమం చేయడం ఎంతో సంతోషకరమైన తెలిపారు అలానే ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు తరలి రావడం ఎంతో సంతోష్కరమన్నారు ప్రతి శనివారము ఉన్నవారు లేనివారు అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఈ అన్నదాన ప్రసాదాన్ని స్పీక్ ఇస్తున్నారు కార్యక్రమంలో పాల్గొనడం ఆ దైవ సంకల్పమే అని అన్నారు ఈ



శ్రావణ శుక్రవారం లో భక్తులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అన్నదాన కార్యక్రమంకి తమ వంతు సాయం చేస్తామని ముందుకు వస్తున్నారని అన్నారుఈ కార్యక్రమంలో అన్నదాన



ప్రసాదానికి సహకరించిన వారు చిన్న జలాలపురం ఎర్రప్ప, సింగనమల బెస్త శేఖర్ కుమారుడు శివ,జె రాంచరణ్ యాదవ్, నిర్వహించగా భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు అగ్రహారం గంగరాజు శివపురం గ్రామస్తులు నారాయణ స్వామి వెంకటరమణ నవీన్ తలారి కొండన్న భద్ర నారాయణస్వామి మునీంద్ర, ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు

## ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

**అనంతపురం** :జులై 31వరకు మాత్రమే గడువు ఉందని శ్రీ సత్యసాయి జిల్లా రైతులకు ఇది మంచి అవకాశమన్న ఎమ్మెల్యే సునీత ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను ఆపద కాలంలో ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇది రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుంచి ఆర్థిక రక్షణ కల్పించే కేంద్ర ప్రభుత్వ కీలక పథకమన్నారు. ఈ పథకం ద్వారా.. తుపాను, కరవు, అకాల వర్షాలు, వరదల వంటి సహజ విపత్తుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. బీమా సంస్థలు నష్టాన్ని అంచనా వేసి, రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా 25 శాతం మొత్తాన్ని జమ చేస్తాయి. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో సాగవుతున్న వరి, మొక్కజొన్న, కందులు, రాగులు, ఆముదం పంటలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పంటలకు కేవలం వంద నుంచి 2వందలు మాత్రమే ప్రీమియం ఉంటుందన్నారు. అయితే మీరు ఏ పంట వేశారన్నది స్థానికంగా వ్యవసాయ అధికారులతో ధృవీకరణ



పత్రాన్ని తీసు కోవాల్సి ఉంటుందన్నారు. బీమా దరఖాస్తు కోసం రైతులు తమకు దగ్గర్లో ఉన్న బ్యాంకు బ్రాంచ్‌కి వెళ్లి చేయించుకోవచ్చని.. లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు లేదా కామన్ సర్వీస్ సెంటర్స్ లేదా మీసేవకు వెళ్లి దరఖాస్తు చేయించుకోవచ్చున్నారు. ఇందుకోసం భూమి యాజమాన్య రికార్డులు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ కాపీ, పంట విత్తన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. జులై 31వరకు మాత్రమే ఈ పథకం దరఖాస్తుకు అవకాశం ఉందన్నారు. మరో నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని.. రైతులు త్వరగా ప్రీమియం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పంట ధృవీకరణ పత్రాన్ని అందించడంలో వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేకంగా చొరవ చూపాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు.

# మ్యుటేషన్ విధానాన్ని జాగ్రత్తగా నిర్వహించాలి

**కర్నూలు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆటో మ్యుటేషన్ (యజమాని పేరు ఆన్లైన్లోనే మారడం) విధానాన్ని సచివాలయాల అడ్మిన్లు జాగ్రత్తగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మ్యుటేషన్ విధానంపై అడ్మిన్లతో సమావేశం నిర్వహించారు. జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమిషనర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ సేవల్లో పారదర్శకత పెంచేందుకు వీలుగా ఆగస్టు 1 నుండి ఆటో మ్యుటేషన్ ప్రక్రియను సరికొత్త విధానంలో అమలుల్లోకి తీసుకొస్తుందన్నారు. ఇందులో 4 రకాలుగా మ్యుటేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఇళ్ళులు, ప్లాట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించుకున్న వెంటనే ఆన్లైన్ విధానంలో ఆటో మ్యుటేషన్ (ఆన్‌లైన్‌లో పేరుతో ఆస్తి బదలాయింపు) జరుగుతోందని, అదేవిధంగా ఆస్తి పన్ను విధింపునకు అడ్మిన్‌ల లాగిన్‌లకు దరఖాస్తులు వస్తాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఆర్ఓ జునైద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు

# త్వరలోనే పార్టీ నూతన కమిటీలను ప్రకటిస్తాం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం :** ప్రకటనపరిశీలకులతో కలిసి ఇవాళ పార్టీ కార్యాలయంలో సమావేశం కమిటీలపై తుది కసరత్తు దాదాపు పూర్తైందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ అనుబంధ కమిటీలు, నగర కమిటీల ఎంపిక పై అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ సంస్థగత ఎన్నికల పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అనంతపురం నియోజకవర్గ టిడిపి పార్టీ అబ్జర్వర్ లక్ష్మీనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఇప్పటికే కొన్నింటిపై నిర్ణయం తీసుకున్నప్పటికీ కొన్ని చోట్ల ఎక్కువ మంది పోటీ ఉన్నారు. గత ఐదేళ్లుగా పార్టీ కోసం ఎవరెవరు కష్టపడ్డారు గత ఎన్నికల్లో ఎవరు పని చేశారు.పార్టీ సభ్యత్వ నమోదు, ప్రస్తుతం సుపరిపాలన కార్యక్రమంలో ఎవరెవరు యాక్టీవ్ గా పాల్గొంటున్నారు వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు ఉంటాయన్నారు. ఇందులో తన గెలుపు కోసం పని చేసినా పని చేయకపోయినా.గత ఐదేళ్లలో పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అలాగే ఇటీవల పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో ఎలా పని చేశారన్నది కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ తుదిదశకు వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు.

# బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం

**ఏలూరు జిల్లా**






:ఏలూరు జిల్లా. లింగపాలెం మండలం విస్తృత స్థాయి సమావేశంలింగపాలెం మండల అధ్యక్షులు అన్నపనేని శాంతారావు ఆధ్వర్యంలో శనివారం లింగపాలెం మండలం రంగాపురం మాజీ సొసైటీ అధ్యక్షులు రెడ్డిన శ్రీను ఇంటి వద్ద లింగపాలెం మండల సమావేశం విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా చింతలపూడి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు పాల్గొనడం జరిగిందిఈ కార్యక్రమములో మండల సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు. లు, వార్డ్ మెంబెర్స్, సర్పంచ్లు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యదర్శిలు, వివిధ విభాగాల మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.ద

# స్కూల్లో సమస్య తీర్చిన దాత

**వైఎస్ఆర్సిపి దిన్నేపాటి గజేంద్ర రెడ్డి**
**ఉప సర్పంచ్ షేక్ మహమ్మద్ రఫీ**



**లకిరెడ్డిపల్లి :** లక్కిరెడ్డిపల్లి మండలంలో దీన్నేపాడు గ్రామం హరిజనవాడ నందు స్కూల్ ఆవరణలో గత కొంతకాలంగా ఇబ్బంది ఎదురవుతున్న సమస్య చిన్నపిల్లలకు త్రాగునీరుతో ఇబ్బంది పడుతుంటే యువకులు కమ్మటి ఆంజనేయులు చుక్క రాంబాబు తెలియజేయగా వెంటనే స్పందించి నూతన 2000 డ్రమ్మును కొనుగోలు చేసి పైప్ లైన్ చేపించి పిల్లలకు త్రాగునీరు అందుబాటులోకి తీసుకొచ్చిన దాత దిన్నేపాటి గజేంద్ర రెడ్డికి అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, శీను, దామోదర్ , ఓబులేసు, నాగరాజా, ఓబులేసు, రామయ్య, రెడ్డయ్య,బాబు, రతీప్, దర్బార్, మోహన్ బాబు,కృష్ణ,హరి , ఆంజనేయు లు , వెంకటరమణ , మదన్ మోహన్ , రవి , శ్రీను, లక్మయ్య , జయరామ పాల్గొన్నారు.

# అసమాన బహుముఖ ప్రజ్ఞాశాలి అబ్దుల్ కలాం

**(27 జూలై "మాజీ భారత రాష్ట్రపతి ఏ. పి. జె. అబ్దుల్ కలాం వర్ధంతి" సందర్భంగా)**

"అవుల్ పకీర్ జైనులబ్దిన్ అబ్దుల్ కలాం లేదా ఏ. పి. జె. అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931 రోజున తమిళనాడు, రామేశ్వరంలో పడవలు నడిపే కుటుంబంలో జన్మించాడు. పాఠశాల విద్య అనంతరం తిరుచురాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కాళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించారు. తర్వాత మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పట్టా పొందారు. 1958లో తన 27వ ఏట "డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఏ)"లో సైంటిస్టుగా చేరి ఉద్యోగపర్వం ప్రారంభించి, 1969లో ఇస్రోలో "ఎస్ఎల్‌వి-3", ప్రథమ "ఉపగ్రహ లాంచింగ్ వెహికిల్" ప్రయోగ ప్రాజెక్టు డైరెక్టర్ చేరారు. 1980లో ఎస్‌ఎల్‌వి-3ని విజయవంతంగా అంతరిక్ష కక్షలోకి ప్రయోగించి అంతర్జాతీయ అంతరిక్ష శాస్త్రవేత్తలు, సాధారణ ప్రజల దృష్టిని ఆకర్షించారు.

**మెసైల్ మ్యాచ్ ఆఫ్ ఇండియా:**

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రోలో సేవలు అందిస్తూ క్షిపణులు (మెసైల్స్), అణ్వాయుధాల రూపశిల్పిగా పలు కార్యక్రమాలకు మార్గనిర్దేశనం చేస్తూ ఇస్రోకు పలు విజయాలను అందజేశారు. దేశ ప్రజల అభిప్రాయం మేరకు నాటి రాజకీయ పార్టీలు అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా ఎంపిక చేశారు. ఇస్రోలో చేసిన అమూల్య అంతరిక్ష ప్రయోగాలను మెచ్చిన పౌర సమాజం ఆయనను "భారత క్షిపణి పితామహుడు" లేదా "మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అంటూ ముద్దుగా, ప్రేమ తో పిలుచుకున్నారు. 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా సేవలు అందించి "ప్రజల రాష్ట్రపతి" లేదా "పీపుల్స్ ప్రెసిడెంట్" అను పేరును తెచ్చుకున్నారు. 1992 నుంచి 1999 వరకు "భారత ప్రభుత్వ సైంటిఫిక్ అడ్వైజర్"గా రక్షణ శాఖకు సేవలు అందించారు. 1999 నుంచి 2001 వరకు ప్రభుత్వ "ప్రధాన శాస్త్రీయ సలహాదారు(ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్)"గా పని చేశారు. 1998లో పోక్రాన్-2 ప్రయోగానికి ముఖ్య సమన్వయ అధికారిగా పని చేసి, రాజస్థాన్ రాష్ట్రంలోకి పోక్రాన్ సమీపాన అణ్వాయుధాలను సమర్థవంతంగా పరీక్షించగలిగారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలి మన భారత రత్న అబ్దుల్ కలాం:**

1998లో దేశ యువతకు దిశ నిర్దేశం చేస్తూ, భవిష్యత్తు భారతానికి మంచి నాయకులను అందించే ఉద్దేశంతో "లీడ్ ఇండియా 2020" అనే నినాదంతో యువతకు ప్రేరణాత్మక కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. లాభదాయక వ్యవసాయం, సుస్థిరాభివృద్ధిలో టెక్నాలజీ వాడకం, ఆర్థిక ప్రగతి, ఆరోగ్య సురక్ష, యువతకు నైపుణ్య విద్య లాంటి లక్ష్యాలను చేరేందుకు తన శాయశక్తుల కృషి చేశారు. 2002లో నాటి ఎన్‌డిఏ ప్రభుత్వం చొరవతో భారత 11వ రాష్ట్రపతిగా పదవిని అలంకరించి, 2007 వరకు సేవలు అందించి, సామాన్యులకు అందుబాటులో ఉంటూ "పీపుల్స్ ప్రెసిడెంట్"గా ఖ్యాతి గడించారు. ప్రొఫెసర్, రచయిత, వక్త, శాస్త్రవేత్త లాంటి అన్ని పాత్రల్లో ఇముడుతూ, బహుముఖ ప్రజ్ఞాశాలిగా రుజువు చేసుకున్నారు. తన జీవితకాలంలో వివిధ యూనివర్సిటీల నుంచి 7 గౌరవ డాక్టరేట్లు పొందడమే కాకుండా భారతప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక "వీర సావర్కర్", "రామానుజన్", "ఇందిరాగాంధీ జాతీయ సమైకృత", "కింగ్‌చార్లెస్-2 పతకం," "వాన్ బ్రాన్", "పద్మ భూషన్", "పద్మ విభూషన్" లాంటి అనేక ప్రతిష్టాత్మక పురస్కారాలు స్వీకరించిన కలాం విశేష కృషికి గుర్తింపుగా భారత అత్యున్నత పురస్కారం "భారత రత్న"ను కూడా అందుకున్నారు. రచయితగా ఇగ్నైటెడ్ మైండ్స్, మెసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, వింగ్స్ ఆఫ్ ఫైర్, లెర్నింగ్ హై టు ఫ్లై, ఇండియా విజన్ 2020, టర్నింగ్ పాయింట్స్, మై జర్నీ, గైడింగ్ సోల్, ది మిషన్ ఆఫ్ ఇండియా, ఇనిస్పైరింగ్ థాట్స్, యు ఆర్ బార్న్ టు బ్లూజమ్, ఫెయిల్యూర్ టు సక్సెస్, టార్గెట్ 3 బిలియన్, యూ ఆర్ యూనిక్, ఇండామిటబుల్ స్పిరిట్ లాంటి 25 వరకు పుస్తకాలు రచించారు.

**యువతకు మార్గనిర్దేశనం చేస్తూ వేదికపైననే కుప్పకూలి..:**

రాష్ట్రపతి పదవీకాలం ముగిసిన తర్వాత 2007 నుంచి 2015 వరకు అవిశ్రాంతంగా ప్రజలతో మమేకం అవుతూ, యువతకు సైన్స్ అండ్ టెక్నాలజీలో చేరాలంటూ పిలుపును ఇస్తూ, దేశవ్యాప్తంగా ఒక ఉపాధ్యాయుడి వలె కలియతిరుగుతూ, తుది శ్వాస విడిచే వరకు భారత యువతకు దిశ నిర్దేశం చేయడానికి కృషి చేశారు. తన జీవితకాలంలో లెక్కలేనన్ని కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థలను సందర్శించి నాటి యువతను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ఉపన్యాసాలు ఇచ్చారు. 27 జూలై 2015 రోజున ఐఐఎం - షిల్లాంగ్ విద్యార్థులతో మాట్లాడుతూ, వేదిక పైననే కార్డియక్ అరెస్టుతో కన్ను మూశారు. అబ్దుల్ కలాం నిజాయితీతో కూడిన సరళమైన జీవన విధానం, నిస్వార్థ దేశ భక్తి, శాస్త్ర సాంకేతిక ప్రజ్ఞ, దేశ ప్రజల పట్ల అవ్యాజమైన ప్రేమ లాంటి సుగుణాలు నేటి పౌర సమాజానికి దారి దీపంగా నిలవాలని కోరుకుందాం, కలాం జీవనశైలినా అలవర్చుకునే ప్రయత్నాలు చేద్దాం

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# జమ్మికుంట రూరల్ లో టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి..

**మోదీ కానుకగాటెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ...**






**కరీంనగర్** పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోదీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట రూరల్ విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట రూరల్ లో నీ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ,ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గిరవేణి ఐలయ్య యాదవ్ ,మండల కార్యదర్శి సమ్మయ్య , ఇల్లందు రాజమల్లు, బూత్ అధ్యక్షులు గుడ్ల రాజు ,రవి, శ్రీను, రాకేష్ , అలాగే ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య సార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# పేదరిక నిర్మూలనకు పి-4 విధానం - సమాజ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలి

**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**




**ఎమ్మిగనూరు :** పేదరిక నిర్మూలనకు పి-4 విధానం - సమాజ అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు మండల పరిషత్ కార్యాలయం నందు స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్లాన్ లో భాగంగా పేదరిక నిర్మూలన పి 4 (ప్రభుత్వ - ప్రైవేట్ - ప్రజల - భాగస్వామ్యం) విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్పంచులు, ఎంపిటిసి, వార్డు మెంబర్స్, పరిశ్రమ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...సమాజంలోని పేద, నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేయడం.ఇందుకోసం ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగం మరియు ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న 20 శాతం సంపన్నులు అట్టడుగున ఉన్న 10 శాతం నిరుపేద కుటుంబాలకు వ్యక్తిగతం, కుటుంబం, సంస్థ లేదా సామాజిక రూపంలో సహాయం చేయాలని సూచించారు.ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం 7,730 కుటుంబాలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నాయని వాటిలో రూరల్ 4,957 అర్బన్ 2,366 కుటుంబాలు ఉన్నాయని వీటిలో 2,172 కుటుంబాలకు 363 మార్గదర్శులు ముందుకు వచ్చారని తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయం తరుపున రెండు కుటుంబాలను దత్తత తీసుకున్నానని, ప్రతి ఒక్క ఉద్యోగి కూడా సమాజంలో అట్టడుగునా ఉన్న కుటుంబాలకు ఫైనాన్షియల్ గా కానీ నాన్ ఫైనాన్షియల్ గా కానీ, మార్గదర్శులు గా ముందుకు రావాలని సూచించారు.పి4 విధానాన్ని విజయవంతం చేసి నియోజకవర్గ ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించడం ముఖ్యమని, ఇది ముఖ్యమంత్రి దూరదృష్టి యుక్త ఆలోచన అని అన్నారు. సమాజంలో సహాయం చేసే మనసు ఉన్న చాలా మంది ఉన్నారని వారు ఈ యెక్క అవకాశాన్ని ఉపయోగించుకొని ఆర్థిక, సామాజిక, నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డి ఆర్ డి ఏ పి డి రమణారెడ్డి, ఎమ్మిగనూరు మండల అధికారి బిసి సంక్షేమ అధికారి ప్రసున్న, తాసిల్దారులు శేష ఫణి, శ్రీనివాసులు, రాజేశ్వరి, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు

# ఓ వైపు పేదరిక నిర్మూలన ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి ఇదే నినాదంతో అందరం కష్టపడి పనిచేద్దాం అధికారులకు పరిటాల సునీత







**అనంతపురం :** ధర్మవరంలో పీ4 విజన్ 2047పై కీలక సమావేశంలో పేరూరు జలాశయంకు నీరందించాలన్నదే లక్ష్యమన్న ఎమ్మెల్యే సునీతరాప్తాడు నియోజకవర్గంలో ఓ వైపు పేదరిక నిర్మూలన చేస్తూ.. ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా పని చేద్దామని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో పీ4, రాప్తాడు నియోజకవర్గం స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ రామమోహన్, ఆర్డీఓ మహేష్ తో పాటు నియోజకవర్గ ఎంపీడీఓలు, ఎమ్ఆర్ఓలు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ఇందులో అత్యంత ప్రధాన్యతగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పేరూరు రిజర్వాయర్ వరకు 54 కి.మీ.ల సాగునీటి కాలువ, సోమరవాండ్ల పల్లి రిజర్వాయర్ నిర్మాణం ముఖ్యమైందన్నారు. గత ప్రభుత్వంలో ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల పరిధిలో 1011.08 ఎకరాల భూమిని సేకరించగా ఇందులో కేవలం 95.16 ఎకరాలకు 5.20 కోట్ల రూపాయలు రైతులకు అందిందని.. మిగిలిన 915.92 ఎకరాలకు నేటి ధరల ప్రకారం చెల్లించాల్సి ఉందన్నారు. చెన్నేకొత్తపల్లి, పులేటిపల్లి, నాగసముద్రం గ్రామాలమధ్యలో రైతులకు చెందిన, ఎలాంటి పంటలు సాగు చేయని సుమారు 4 వేల ఎకరాల బీడు భూములున్నాయని.. ఈ భూముల్లో హార్టీకల్చర్ హబ్ లేక సోలార్ హబ్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కనగానపల్లి మండలంలో సోలార్ మరియు పవన విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. కనగానపల్లి మండలం, దాదులూరు గ్రామం, జాతీయ రహదారి సమీపంలో సుమారు వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని.వాటిలో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. గోరుచిక్కుడు పరిశ్రమకోసం నిర్మించిన నిర్మాణాలను ఉపయోగంలోకి తేవాలని, రామగిరి బంగారు గనులను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పించడం, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో నెలకొన్న తీవ్ర త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఒక ప్రత్యేక త్రాగునీటి పథకాన్ని మంజూరు చేయాల్సి ఉందన్నారు.రాప్తాడు ఆటో నగర్ నందు మౌలిక సదుపాయాలు కల్పించాలని, పండమేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, నడిమివంక రక్షణ గోడ నిర్మించేలా, రైతులకు, చేతి వృత్తుల వారికి ఉపయోగపడేలా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలను వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శులను గుర్తించాల్సి ఉందన్నారు. నియోజకవర్గానికి చెందిన చాలా మంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని అలాంటి వారికి కార్యక్రమాన్ని వివరించి.. పేద కుటుంబాల ఉన్నతి కోసం పని చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# నాడు విద్యార్థి నాయకుడు నేడు ప్రజా నాయకుడు





## - యువ నాయకుడు దుర్గం రవీందర్ తో ఆర్టిఐ నిఘా న్యూస్ ముఖా ముఖి

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, రెబ్బెన: జూలై 26,** నేటి దేశ రాజకీయల్లోకి యువత రావాలని, యువతరాం ద్వారానే దేశ రాజకీయల్లో మార్పులు వస్తాయని ఎంతోమంది రాజకీయవేత్తలు, మేధావులు కోరుకుంటున్నారు. చదువుకున్న యువత, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న యువత రాజకీయాల్లో వస్తే అభివృద్ధికి బాటలు వేయొచ్చు అనేది నిజం. విద్యార్థి నాయకుడి స్థాయి నుండి రాజకీయ నాయకుడిగా ఎదిగిన యువకుడి ప్రస్థానం గురించి తెలుసుకుందాం. కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన యువ నాయకుడు దుర్గం రవీందర్. ఒక వైపు విద్యార్థిగానే చదువుకుంటూ, మరోవైపు సీపీఐ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ లో చేరి 2009 సం,,లో రెబ్బెన మండల కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. అనంతరం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహాయ కార్యదర్శిగా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నూతన జిల్లాల ఏర్పాటు అనంతరం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. సీపీఐ పార్టీ మండల కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా పని చేశారు. ప్రస్తుతం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో-కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న దుర్గం రవీందర్ తో ఆర్టిఐ నిఘా న్యూస్ ముఖాముఖి నిర్వహించింది. రవీందర్ రాజకీయ ప్రయాణాన్ని వారి మాటల్లోనే తెలుసుకుందాం.రిపోర్టర్: తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో మీ పాత్ర..?రవీందర్: 2009 లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపాను. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించాను.రిపోర్టర్: విద్యార్థి ఉద్యమంలో మీరు చేసిన పోరాటాల గురించి..?రవీందర్: ప్రభుత్వ విద్యా పరిరక్షణ కొరకు, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని, స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు విడుదల చేయాలని, సంక్షేమ వసతి గృహల్లో సౌకర్యాలు కల్పించాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాను. సంక్షేమ వసతి గృహలో సమస్యలు పరిష్కరించాలని నిరసన నిద్ర కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా సైకిల్ జాత నిర్వహించాము. గోలేటి సింగరేణి పాఠశాలను మూసివేసే ప్రయత్నం జరిగినప్పుడు నిరాహారదీక్ష చేసి పాఠశాలను కాపాడుకోవడం జరిగింది. సింగరేణి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేసే వరకు అనేక పోరాటాలు చేసి గోలేటి సింగరేణి పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయించడం జరిగింది. రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత స్థలం కేటాయించి భవనం నిర్మించాలని 9 రోజులు నిరాహారదీక్ష చేసి కళాశాలకు భవనం ఏర్పాటు అయ్యేలా కృషి చేశాను. పది సంవత్సరాల పాటు విద్యార్థుల సమస్యలపై విద్యార్థి ఉద్యమాలు నిర్వహించాను.రిపోర్టర్: ప్రజా ఉద్యమంలో మీ పాత్ర..?రవీందర్: గోలేటి గ్రామంలో నీటి సమస్య పరిష్కరించాలని, రోడ్డు సౌకర్యం కల్పించాలని వివిధ సమస్యలపై అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.రిపోర్టర్: ఎన్ని సంవత్సరాలుగా ప్రజా ఉద్యమంలో ఉన్నారు..?రవీందర్: గత 17 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన, ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నాను. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉన్నాను, భవిష్యత్తులో ప్రజల వైపే ఉంటాను.రిపోర్టర్: కాంగ్రెస్ పార్టీలో చేరికపై మీ సమాధానం..?రవీందర్: మరీ నా రాజకీయ సమీకరణాల్లో భాగంగా కమ్యూనిస్టు (సీపీఐ) పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.రిపోర్టర్: కాంగ్రెస్ పార్టీలో మీ ప్రస్తుత స్థానం..?రవీందర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ ఇస్తున్న పిలుపును విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న. జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు , జిల్లా నాయకులు అనిల్ గౌడ్ , ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో మంచి సంబంధాలు ఉన్నాయి. పార్టీ నియమనిబంధనలకు అనుగుణంగా ఉంటూ, పార్టీ క్రమశిక్షణకు లోబడి పని చేస్తున్నాను. పార్టీలో భవిష్యత్తులో మంచి స్థానం లభిస్తుందన్న ఆశ ఉంది.రిపోర్టర్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తారా..?రవీందర్: కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే తప్పకుండా పోటీ చేస్తాను.రిపోర్టర్: యువతకు, ప్రజలకు ఏం చెప్పాలి అనుకుంటున్నారు..?రవీందర్: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. యువత రాజకీయాల్లోకి వస్తేనే దేశం అభివృద్ధి వైపు ప్రయాణిస్తుంది. యువత రాహుల్ గాంధీ నేతృత్వంలో పని చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావాలని పిలుపునిస్తున్నాను. రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి జరగాలంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాను.విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేసి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటాలు నిర్వహించి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషిచేసిన యువ నాయకుడు దుర్గ రవీందర్ కి విద్యార్థులు, యువత, ప్రజలలో మంచి పేరు ఉంది. ముఖ్యంగా ప్రజల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు అనే నమ్మకం ఎంతో ఉంది. ఇలాంటి యువ నాయకుడు రానున్న కాలంలో తమ ప్రజా ప్రతినిధిగా ఉంటే బాగుంటుందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సంతోషి మాత అమ్మవారికి రాఖీ పౌర్ణమి కి ప్రత్యేక పూజలు




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు,జూలై 26,** మామిడిపల్లి రోడ్ సాలూరు టౌన్ లో శ్రీ సంతోషి మాత ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రావణమాసం వచ్చేసింది. పూజలు నోములు వ్రతాలు ఎన్నో పండగలు శుభకార్యాలకు శ్రావణమాసం పెట్టింది పేరు. మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా పాలకొండలో వేంచేసి ఉన్న చల్లని తల్లి భక్తుల కొంగుబంగారం కోరిన కోర్కెలు తీర్చే దేవతగా ప్రసిద్ధ చెందిన శ్రీ సంతోషి మాత అమ్మవారికి మహిళలు దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆగస్టు 9 రాఖీ పౌర్ణమి శ్రీ సంతోషి మాత అమ్మవారి జన్మదినం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు,కుంకుమ పూజలు,తిరువీధి, హెూమాలు ఉంటాయని తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్ వార్డు పర్యటన



**పార్వతిపురం మన్యం జిల్లా జూలై 26 :** పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ వెంకటేశ్వర్లు వార్డు పర్యటనలో భాగంగా 6వ వార్డ్ నవీన్ కాలనీ సందర్శించారు. అనంతరం కాలనీలో ఇరువైపులా కల్వర్టులు పాడవడంతో గమనించి ఆ శాఖ అధికారులతో మాట్లాడి అంచనాలు తయారు చేసి వెంటనే ఆ కాలనీలో పనులను వెంటనే ప్రారంభించాలని కమిషనర్ వెంకటేశ్వర్లు ఆదేశాలు జారీ చేశారు.

# పెద్ద తడ్గుర్ లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ




**మద్నూర్: జూలై 26,** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోనీ పెద్ద తడ్గూరు గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు సార్ గారి ఆదేశాలు మేరకు గ్రామ గ్రామాన కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమము సందర్భంగా శనివారం రోజు మద్నూర్ మండలంలోని పెద్ద తడ్గూర్ గ్రామంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమలో మద్నూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరాస్ వార్ సాయిలు, సలాబత్పూర్ హనుమాన్ మందిర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్,సీనియర్ నాయకులు హన్మండ్లు స్వామి, మెనూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, మాజీ సొసైటీ చైర్మన్ కొండవార్ గంగాధర్, గ్రామ అధ్యక్షుడు చాకలి ఈరన్న, (ఓ బి సి) మండల అధ్యక్షులు కొండవార్ రాజు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్న తహసిల్దార్ మహ్మద్ అబీద్ అలీ

## -విద్యార్థులు క్రమశిక్షణతో అనుకున్న లక్ష్యాలు సాధించాలి: హెచ్ఎం జయ.



**చెన్నారావుపేట: 26 జూలై**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా జీవన నైపుణ్యాలు, మానసిక వికాసం, కెరీర్ గైడెన్స్ మరియు కౌన్సిలింగ్ పై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ అబీర్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ: రాష్ట్రంలోనే తొలిసారిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో జీవన నైపుణ్యాలు, మానసిక వికాసం పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకొని ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని తట్టుకుని సమయస్ఫూర్తితో జీవితంలో రాణించాలని కోరారు సన్మార్గంలో నడవాలని, సక్రమ ప్రవర్తనను అలవర్చుకోవాలని తెలిపారు.జీవన నైపుణ్యాల అభివృద్ధి కోసం విద్యార్థులు అనుసరించాల్సిన మార్గాలను గురించి వివరించారు. విద్యార్థులు సహానుభూతి, భావ ప్రసార సామర్థ్యం, ఒత్తిడిని తట్టుకోవడం, యుక్త వయసులో ఎదురయ్యే సమస్యలను అర్థం చేసుకోవడం, సృజనాత్మక ఆలోచన నైపుణ్యం,నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం, సమస్య పరిష్కార నైపుణ్యం, విమర్శనాత్మక ఆలోచన ధోరణి, పరస్పర వ్యక్తిగత సంబంధాల నైపుణ్యం ఎలా కలిగి ఉండాలో వివరించారు. విద్యార్థులు కోపం,భయం, ద్వేషం, ఈర్ష్య, అసూయ, ప్రతీకారం లాంటి లక్షణాలను విడనాడి ఉత్తమమైన జీవన విలువలను కలిగి ఉండాలని ఉద్బోధించారు. పరీక్షలు అంటే భయపడటం మానుకోవాలని, అర్థవంతంగా చదవాలని వివరించారు.ఉప్పరపల్లి పాఠశాల విద్యార్థులు పాఠ్య, పాఠ్యేతర, సహ పాఠ్య కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని మండల స్థాయి నుండి జాతీయ స్థాయికి వెళ్లారని, అన్ని రంగాలలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.హెచ్ఎం జయ మాట్లాడుతూ: విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, లక్ష్యాలను ఏర్పరచుకొని సాధన చేయాలన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యార్థి జీవితాన్ని గడపాలని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చుటకు పాటుపడాలని కోరారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకొని మానసిక వికాసం పెంపొందించు కోవాలని, చదువుతో పాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆర్.ఐ రషీద్ పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ని మర్యాదపూర్వకంగ కలిసిన నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ముస్లిం సోదరులు






**సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ : జూలై 26**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు పలు సమస్యలు, పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ని మర్యాదపూర్వకంగ కలిసిన నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ ముస్లిం సోదరులు.అనంతరం వారు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ.. పట్టణం లో షాదిఖానా,ఈద్గా, కబ్రస్తాన్ గురించి ఎమ్మెల్యే తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,తాహెర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, మోహినిద్దిన్,యాధుల్ ఖురేషి,గఫ్ఫార్,గౌస్ చిస్థి,వాజిద్, రషీద్,యూసుఫ్,షరీఫ్ పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**గుర్రంపోడు:జులై26,** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శనివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద లబ్ధిదారునికి అరవై వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ గుర్రంపోడు మండల అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య, మాజీ మండల అధ్యక్షులు జాల చిన్న సత్తయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేడి వెంకన్న చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు - బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుడు తేలుకుంట్ల చాణిక్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావాలని పిలుపునిస్తున్నాను. రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి జరగాలంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాను.విద్యార్థి ఉద్యమాలు నిర్వహించి విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేసి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటాలు నిర్వహించి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషిచేసిన యువ నాయకుడు దుర్గ రవీందర్ కి విద్యార్థులు, యువత, ప్రజలలో మంచి పేరు ఉంది. ముఖ్యంగా ప్రజల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు అనే నమ్మకం ఎంతో ఉంది. ఇలాంటి యువ నాయకుడు రానున్న కాలంలో తమ ప్రజా ప్రతినిధిగా ఉంటే బాగుంటుందని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

# కొమరం బీమ్ జిల్లా ఆదివాసుల గడ్డ కదలండి

## - కదిలించండి - చలో అసిపాబాద్.

## -ఆదివాసీలారా ఏకం కండి.



**పెంచికల్ పేట్:జులై 26**
పెంచికల్ పేట్ మండలం పరిధిలోని దట్ట మైన మారుమూల ప్రాంతజిల్లెడా, మోర్లిగూడ స్వ గృహంలో జిల్లాలో జరుగు ధర్నా 49జిఓ పై , గొండ్వాన ఆదివాసీ కోయ సంఘము అధ్యక్షులు తలండి మధు ప్రకటన విడుదల చేశారు. కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయములో జరుగు ధర్నా 2025 జులై 28 న ఆదివాసీ సంఘాలు, ప్రజా సంఘాలు పాల్గొని విజయ వంతం చేయాలని, గొండ్వాన ఆదివాసీ కోయ సంఘం జిల్లా అధ్యక్షులు తలండి మధు పిలుపునిచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ..జి.ఓ. నంబర్ 49 రద్దుకై మన ఐక్యతను చాటుదాం. జిల్లాలోని మన ఆదివాసీ సోదర, సోదరీమణులారా! ప్రభుత్వం తీసుకొచ్చిన జి.ఓ. నంబర్ 49 మన హక్కులను కాలరాసే విధంగా ఉంది. ఈ జీవో వల్ల మన భూములకు, అటవీ హక్కులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. మన సంస్కృతి, సంప్రదాయాలు, జీవనోపాధిపై ఇది పెను ప్రభావం చూపుతుంది.ఈ నల్ల చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని, మన హక్కులను కాపాడుకోవాలని ఆదివాసి సంఘాల వేదిక పిలుపునిస్తోంది.మనందరం కలిసికట్టుగా పోరాడితేనే విజయం సాధ్యం.జూలై 28న కొమరం భీమ్ ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహ దర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, మన ఐక్యతను, సంకల్పాన్ని ప్రభుత్వానికి చాటి చెబుదాం. మన భవిష్యత్తు కోసం, మన హక్కుల పరిరక్షణ కోసం ఈ పోరాటంలో భాగస్వాము లు అవ్వాలని ఒక ప్రకటనలో గొండ్వానా ఆదివాసీకోయ సంఘం జిల్లా అధ్యక్షులు తలండి మధు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు

# చిన్నారులకు ఏది ఇష్టం... ఏది కష్టం...?

నెలల వయసు నుంచి స్కూల్ వయస్సు వరకు పిల్లలకు పోషకాహారం చాలా అవసరం. కొన్ని రకాల పదార్థాలంటేనే చిన్నారులకు మక్కువ. కొన్ని అంటే మొహం తిప్పుకుంటారు. ఇక్కడ ఏదన్నది కాదు ముఖ్యం వారికి అందాల్సిన పోషకాలు అందుతున్నాయా? లేదా? అన్నది తల్లిదండ్రులు చూసుకోవాల్సిన అంశం. ఈ నేపథ్యంలో ఏ వయసులో ఏ ఆహారం అందించాల్సిన అవసరం ఉంది? ఏయే ఆహారం అందించాలన్నది, పోషకాహార, వైద్య నిపుణుల సూచనలు ఎలా ఉన్నాయన్నది తెలుసుకుందాం.

### పసిపిల్లలు

వీరికి ఈ వయసులో తల్లిపాలు లేదంటే ఫార్ములా మిల్క్ లేదంటే రెండూ కలిపి ఇవ్వొచ్చు. దాదాపుగా అన్ని పోషకాలు తల్లి పాల నుంచి అందుతాయి. కానీ, విటమిన్ డి తగినంత అందదు. అందుకే వీరిని ప్రతీ రోజూ సూర్యోదయం సమయంలో కొంత సమయం పాటు ఎండలో ఉంచితే విటమిన్ డి అందు తుంది. లేదంటే విటమిన్ డి చుక్కల మందు రూపంలో అందించాలి. అలానే ఐరన్ కూడా వీరికి తగినంత అందదు. అందుకే వైద్యులు ఐరన్, జింక్, విటమిన్స్ కూడిన డ్రాప్స్ ను సూచిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు పూర్తి పోషకాహారాన్ని తీసుకోవడంపై శ్రద్ధ పెట్టాలి. ఎందుకంటే వారి నుంచే పిల్లలకు పోషకాలు అందాలి కనుక. తగిన పోషకాహారం తీసుకోవడం వల్ల బ్రెస్ట్ మిల్క్ తగినంత ఉత్పత్తి ఉంటుందని ఎన్నో పరిశోధనలు చెబుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల మేరకు శిశువులకు ఆరు నెలల వరకు తల్లిపాలు మినహా మరేమీ ఇవ్వకూడదు. పిల్లలకు రెండో ఏడాది ముగిసే వరకు బ్రెస్ట్ ఫీడింగ్ ను కొనసాగించాలి. ఆరు నెలల వయసులో శిశువులు ఘన ఆహారాన్ని తీసుకునేందుకు సిద్ధంగా ఉంటారు. కనుక వారికి రైస్, ఉడికించిన పండ్లు, కూరగాయలు ఇవ్వాలి. ఏడాది వయసుకు వచ్చిన తర్వాత సాధారణంగా ఇంట్లో తినే ఆహార పదార్థాలను ఒక్కొక్కటి యాడ్ చేయాలి. పిల్లలకు ఈ వయసు నుంచే రుచి తెలుస్తుంది. మంచి ఆహార అలవాట్లకు పునాది పడేది ఇప్పుడే. కొన్నింటి విషయంలో మొహం తిప్పుకుంటుంటే వాటిని పక్కన పెట్టేయకండి. అలా చేస్తే అది జీవితాంతం నిషేధ పదార్థంగా ఉండపోవచ్చు. ఒకవేళ ఏదైనా ఆహార పదార్థం సరిపడడం లేదని భావిస్తే పిల్లల వైద్య నిపుణు లకు తెలియజేస్తే వారు తగిన సూచనలు చేస్తారు.

### ఎంత మేర?

పిల్లలు ఆకలి ఉన్నంత మేర తింటారు. కొంత తిన్న తర్వాత వద్దు అని ముఖం తిప్పుకుంటున్నారంటే వారి కడుపునిండినట్టుగానే అర్థం చేసుకోవాలి. పిల్లలు పెరిగేకొద్దీ వారిలో ఆకలి కూడా అలానే పెరగడం సహజంగానే జరుగుతుంది. ఒకవేళ పిల్లలు సరిగా ఆహారం తినడం లేదని మీరు గమనిస్తే ఆ విషయాన్ని పోషకాహార నిపుణుల దృష్టికి తీసుకెళ్లాలి. అలాగే, బరువు తగ్గుతూ ఉన్నా ఉపేక్షించ కుండా వైద్య నిపుణుల సలహా తీసుకోవడం తప్పనిసరి.

### అన్ని రుచులు

కొత్త ఆహార పదార్థాలను రుచి చూసేలా చిన్నారులను ప్రోత్సహించాలి. పండ్లు, ఆకు కూరలు, గుడ్లు, కూరగాయలు, యోగర్ట్ లేదా పెరుగు ఇవి చాలా కీలకం. వీటిని పిల్లలు అవాయిడ్ చేయకుండా చూసుకుంటే చాలు. ఏడాది వయసు నుంచి పిల్లలు తోటి కుటుంబ సభ్యులు తినే వాటినే అనుసరిస్తుంటారు. కనుక కుటుంబ సభ్యుల ఆహార అలవాట్లు వారిపై ప్రభావం చూపిస్తాయి. శిశువుల ఆహారం విషయంలో జాతీయ శిశు సంక్షేమ శాఖ మార్గదర్శకాల కోసం ఈ లింక్ ను సందర్శించొచ్చు.

### ఏడాది తర్వాత...

ఎదిగే వయసు కనుక పాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. తల్లిపాలే సరిపోవు కనుక విడిగా పాలు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎముకలు, దంతాలకు క్యాల్షియం చాలా అవసరం. శరీర నిర్మాణంలో కండరాలతోపాటు ఎముకలకూ అంతే ప్రాధాన్యం ఉంటుంది. ఒకవేళ పాలతో అలర్జీ ఉండి, పిల్లలు తీసుకోకపోతే సోయా మిల్క్, క్యాల్షియంతో కూడిన పండ్ల రసం, రైస్, ఓట్ మీల్ ఇవ్వాలి. ఈ వయసులో వైద్యులు క్యాల్షియం సప్లిమెంట్లను కూడా సూచించొచ్చు. అలాగే, పీచు పదార్థం చాలా అవసరం. ఇచ్చే ఆహారంలో ఇది తగినంత ఉండాలి.

### తక్కువ ఫ్యాట్

పిల్లలకు ఫ్యాట్ అవసరమే కానీ పరిమితి దాటకూడదు. అందుకే తక్కువ ఫ్యాట్ ఉన్న ఆహారం ఇస్తే సరిపోతుంది. అలాగే, తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్,ట్రాన్స్ ఫ్యాట్ ఉండేలా శ్రద్ధ వహించాలి.

### ఐదేళ్ల తర్వాత శారీరక వృద్ధి

పిల్లలకు ఐదేళ్ల వయసు నాటికి వారిలో మెదడు పూర్తిగా అభివృద్ధి చెందుతుంది. ఐదో ఏట నుంచి వారిలో అసలైన శారీరక వృద్ధి మొదలవుతుంది. ఇందుకోసం వారిలో తగినంత రక్త సరఫరా జరిగేందుకు వీలుగా ఐరన్ సప్లిమెంట్లను ఇవ్వాలి. కానీ, తల్లిదండ్రులు నేడు సహజ ఆహారానికి బదులు ప్రాసెస్డ్ ఆహార పదార్థాలైన బిస్కట్లు, శాండ్ విచ్ లు, నూడుల్స్ (ఇవన్నీ ప్రాసెస్ చేసినవి, వేయించినవి), కాండీలు, చాక్లెట్లు ఇవ్వడం జరుగుతోంది. వీటి వల్ల



ట్రాన్స్ ఫ్యాట్ పిల్లలకు ఎక్కువ అందుతుంది. ఫలితంగా వారి శారీరక వృద్ధికి తీవ్ర హాని కలుగుతోందని ప్రముఖపోషకాహార నిపుణులు డాక్టర్ సువర్ణ పాఠక్ తెలిపారు. అలాగే, పిల్లలకు సరైన విటమిన్స్, ముఖ్యమైన పోషకాలు అందవు. ఇది కూడా వారిలో గ్యాస్ట్రో ఇంటెస్టినల్, పేగు సంబంధిత సమస్యలకు దారి తీస్తుంది. సాధారణంగా పిల్లల్లో విటమిన్ డి3 (ఎముకలకు),బి3(నరాలకు),బి12 (కండరాలకు),ఐరన్(రక్తానికి)చాలా అవసరం. పిల్లలు ఎదిగే క్రమంలో వారికి విటమిన్లు, మినరల్స్ తో కూడిన ఆహారం అందించే శ్రద్ధ తీసుకోవాలి. కనీస పోషకాలైన క్యాల్షియం, ప్రొటీన్స్, ఐరన్, విటమిన్స్ తో కూడిన సమతులాహారాన్ని అందించాలని డాక్టర్ సువర్ణ పాఠక్ సూచన.

### హెల్తీ బ్రేక్ ఫాస్ట్

నేటి కాలం పిల్లలకు స్కూల్, క్రీడలు, ట్యూషన్స్, అదనపు ప్రావీణ్యాల్లో శిక్షణ వంటి వాటితో వారిలో ఉన్న శక్తి అంతా ఆవిరైపోతోంది. అందుకే ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పోషకాహార నిపుణులు డాక్టర్ గీతా ధర్మట్టి పలు రకాల ఆహార మెనూలను తెలియజేస్తున్నారు. 1.బ్రెడ్ స్లయిస్, దోశ, అటుకులు, అన్ని రకాల అల్పాహారాలు. 2.పాలు,పాల పదార్థాలు, గుడ్లు, సోయా మిల్క్. గుడ్లు ఏ రూపంలో అయినా తీసుకోవచ్చు. పాలు రోజూ 150 ఎంఎల్.పెరుగు రోజూ 100 గ్రాములు. పనీర్, చీజ్3. పండ్లు, కూరగాయలు. రుతువుల వారీగా అందుబాటులో ఉండే పండ్లు, యాపిల్, బెర్రీస్, క్యారట్, పచ్చి బఠానీలు తీసుకోవాలి.

### అల్పాహారం ఆప్షన్స్

మిల్క్ షేక్, పండ్లు లేదా పాలతో కార్న్ ఫ్లేక్స్ లేదా ఓట్స్ కలిపి తీసుకోవచ్చు. అటుకులను కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు. ఆమ్లెట్, చపాతీ కలిపి తీసుకోవచ్చు. ఉడికించిన గుడ్డు తినిపించొచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన ప్రకారం పిల్లలు రోజులో నాలుగు సార్లు ఫుల్ మీల్స్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆహారం కూడా తాజా పండ్ల రసాలు, ప్రొబయోటిక్ పెరుగు, కూరగాయలు (రసాలు, ఉడకబెట్టిన రూపంలో) కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే,చపాతీలు,పరాటాలు కూడా భాగం చేసుకోవాలి. మొలకెత్తిన ధాన్యం, బీన్స్ ను కూడా తీసుకోవడం వల్ల పోషకాహార బలం లభిస్తుంది. వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది.

### ధాన్యాలు(గ్రెయిన్స్)

ఆహారంలో ధాన్యాలు తప్పనిసరి.వీటిలో పోషకాలు, శక్తి అన్నవి పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడతాయి.తృణ ధాన్యాలతోపాటు, బ్రెడ్స్, ఓట్స్, బియ్యం తీసుకోవాలి. శుద్ధి చేసిన ఆహార పదార్థాలు, అధికంగా షుగర్ ఉన్నవి, శాచురేటెడ్ ఫ్యాట్ అధికంగా ఉన్నవి, ఉప్పు, లేదా సోడియం, కేక్స్, బిస్కట్లకు దూరంగా ఉండాలి.

### పండ్లు, కూరగాయలు

వీటితో నీరు, విటమిన్స్, మినరల్స్, పీచు (ఫైబర్) తగినంత లభిస్తాయి. చిన్నారులు ఐదు భాగాల పండ్లు, కూరగాయలను ఒక రోజులో తీసుకోవాలి.

### ఫ్యాట్స్, నూనెలు

చిన్న పిల్లలు, టీనేజీ వయసులో ఉన్నవారికి కొవ్వులు, నూనె పదార్థాలు ఎంతో అవసరం. చిన్నారుల మానసిక వృద్ధికి ఇవి తోడ్పడతాయి. కొవ్వు అన్నది మన శరీరంలో ఇంధనంలా పనిచేస్తుంది. ఫ్యాట్ లో కరిగే విటమిన్ ఎ, డీ, ఈ, కే లను శరీరం గ్రహించేలా చేయగలదు. కొవ్వుతో కూడిన పదార్థాలు అధికంగా తీసుకుంటే బరువు పెరగడం, స్థూలకాయం, గుండె జబ్బులు తదితర ప్రమాదాలుంటాయి. అందుకే వీటిని తగినంత మోతాదులో తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. నట్స్, అవొకాడో, కార్న్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్, ఆలివ్ ఆయిల్, కనోలా ఆయిల్ ను ఇందుకు ఎంచుకోవచ్చు.

### పాలు, పాల పదార్థాలు

పాలు, పాల పదార్థాలు ఎన్నో పోషకాలకు నెలవు. వీటిలో విటమిన్ ఎ, డి, బి1, బి2, బి12 విటమిన్లు, మినరల్స్,ముఖ్యంగా క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. చిన్నారులు, యుక్త వయసులోకి వచ్చిన వారికి పాలు చాలా అవసరం. ఎముకల వృద్ధికి అవసరమైన క్యాల్షియం అందుతుంది.

### మాంసం, బీన్స్

మాంసం,పౌల్ట్రీ,చేపలు,బీన్స్, బఠానీలు, గుడ్లు, విత్తనాలు ఎన్నో పోషకాలకు నెలవు. ఆరోగ్యకరమైన ఆహారంలో వీటికి చోటుండాలి. మన శరీరంలో వివిధ రకాల పనులకు అవసరం. మాంసం కూడా విటమిన్ 12, ఐరన్ నిల్వలకు కేంద్రం. ఐరన్ అధికంగా ఉండడంతో అనీమియా నిరోధించడానికి సహాయపడుతుంది.

ఎక్కువ మంది పిల్లల్లో కనిపించేది ఇదే. రక్త హీనత కారణంగా నీరసంగా, పాలిపోయినట్టు కనిపిస్తారు. శాకాహారులైతే మాంసానికి ప్రత్యామ్నాయంగా సోయా,బీన్స్,గుడ్లు, పాలు, జున్ను, పెరుగు,పుట్టగొడుగులు,నట్స్,సీడ్స్ను వాడుకోవచ్చు.

### ఎంత మేర పాలు అవసరం?

2-3 ఏళ్ల మధ్య చిన్నారులకు రెండు కప్పుల పాలు (480 ఎంఎల్) ఇవ్వాలి. 4-8 ఏళ్ల పిల్లలకు రెండున్నర కప్పులు (600 ఎంఎల్) ఇవ్వాలి. 9 ఏళ్లు దాటిన వారికి మూడు కప్పులు (720 ఎంఎల్) ఇవ్వాలని డాక్టర్ దేవయాని బెనర్జీ సూచించారు. కొవ్వు తీసిన పాలు, 1 శాతం ఫ్యాట్ ఉన్న పాలను ఉపయోగించడం మంచిదని ఆమె సూచించారు.

### అనారోగ్యంతో ఉన్నప్పుడు...

అనారోగ్యంతో ఉన్నప్పుడు కడుపు మాడ్చుకూడదు. శక్తితో కూడిన ధాన్యాలు, పాలు, ఉడికించిన కూరగాయలు కొంచెం చొప్పున ఎక్కువ సార్లు అందించాలి.పుష్కలంగా నీరు,ద్రవ పదార్థాలు ఇవ్వాలి.డీహైడ్రేషన్ రాకుండా అవసరమైతే ఓరల్ రీహైడ్రేషన్ ద్రావకాన్ని తాగించాలి.

### పోషకాహారంతో కూడిన భోజన నమూనా

ఉదయం నిద్ర నుంచి లేచిన తర్వాత ఒక గ్లాస్ గోరు వెచ్చని, ఫ్యాట్ తక్కువగా ఉన్న పాలు అల్పాహారం కింద కోడిగుడ్డు ఆమ్లెట్, ఉల్లిగడ్డలు, టమాటా, పాల కూర, ముడి ధాన్యాలు, యాపిల్.ఉదయం 11 గంటల సమయంలో ఫ్రూట్ సలాడ్, తక్కువ ఫ్యాట్ ఉన్న యోగర్ట్ మధ్యాహ్నం భోజనం కింద రైస్, పండ్ల రసం. మాంసాహారులైతే లీన్ చికెన్. సాయంత్రం పాలకూర, పుట్టగొడుగుల కట్లెట్. బాదం గింజలతో తాజా పండ్ల రసం (యాపిల్ లేదా జామ లేదా నిమ్మ) రాత్రి భోజనం కింద మల్టీ గ్రెయిన్ (ఒకటికి మించిన ధాన్యాలతో పట్టించిన పిండి) పుల్కాలు, పప్పు, పనీర్, పుట్టగొడుగులతో కూడిన కూర తీసుకోవాలి. నిద్రకు ముందు గ్లాస్ గోరువెచ్చని పాలు తాగాలి.

### గోధుమలు వద్దు

చిన్నారులకు గోధుమలతో కూడిన ఆహారం ఇవ్వడం సరికాదని డాక్టర్ కాశిష్ ఎ చాబ్రియా అభిప్రాయం. దీనిలో గ్లూటెన్ ఉండడం వల్ల పేగులను జిగటలా మార్చి ఆహారాన్ని సరిగా ముందుకు పోనివ్వదని వివరించారు.చాలా మంది పిల్లలకు గ్లూటెన్ పడదు కనుక, దాన్ని డైట్ నుంచి మినహాయించడం మంచిదంటున్నారు.

### శారీరక కదలికలు

పిల్లలకు రోజువారీ శారీరక శ్రమ అవసరం. బలమైన ఎముకలు, తగినంత కండరాల బలం కోసం శారీరక కదలికలు ఉండేలా చూడాలి. నడక, పరుగు, ఇతర క్రీడలు ఉపయోగపడతాయి. ఈ విషయంలో తల్లిదండ్రులే పిల్లలకు మార్గదర్శకం. కనుక వారు చేయడం ద్వారా పిల్లలను ప్రోత్సహించొచ్చు.

### వేటిలో ఏ పోషకాలు

పిల్లలకు సమతుల పోషకాహారం ఎంతో ప్రాధాన్యమని ఇక్కడ చెప్పుకున్నాం. అవేంటన్న సందేహం రావచ్చు. కనుక పోషకాలు ఏవి, ఎందులోఅవి లభ్యమవుతాయన్నది తెలుసుకోవచ్చు.

### ప్రొటీన్స్

శరీరంలో కణాల నిర్మాణానికి ప్రొటీన్లు అవసరం. ఆహారాన్ని శక్తిగా మార్చేందుకు, ఇన్ఫెక్షన్ పై పోరాడేందుకు, ఆక్సిజన్ ను సరఫరా చేసేందుకు ప్రొటీన్లు అవసరం. మాంసం, పౌల్ట్రీ, చేపలు, గుడ్లు, నట్స్ (బాదం, అక్రూట్ తదితర), బీన్స్, పాల ఉత్పత్తుల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

### కార్బోహైడ్రేట్స్

శరీరానికి శక్తినందించే కీలక వనరులు ఇవి. కొవ్వు, ప్రొటీన్లను శరీర కణజాల నిర్మాణానికి ఉపయోగించేందుకు ఇవి అవసరం. చక్కెరలు, గంజి, పీచు పదార్థాలు ఇలా భిన్న ఆహార పదార్థాల్లో కార్బొహైడ్రేట్స్ తగినంత ఉంటాయి. చిన్నారులకు మాత్రం చక్కెరలు కాకుండా, ఇతర రూపాల్లో ఇవి అందేలా శ్రద్ధ తీసుకోవాలి. బ్రెడ్స్, ధాన్యాలు, బియ్యం, ఆలుగడ్డల్లో కార్బొహైడ్రేట్లు పుష్కలం.

### ఫ్యాట్స్

కొవ్వు పదార్థాలు పిల్లలకు అధికంగా ఇవ్వకూడదు. కానీ, తగినంత మోతాదు అవసరమే. కొన్ని రకాల పోషకాలను శరీరం తగిన విధంగా వినియోగించుకునేందుకు ఇవి అవసరమవుతాయి. కొవ్వులు అధికంగా ఉండే వాటిలో హోల్ మిల్క్ పదార్థాలు, వంట నూనెలు, మాంసం, చేపలు, నట్స్.

### క్యాల్షియం

ఎముకలు, దంతాలకు అవసరమైన మూలకం క్యాల్షియం. నరాలకు, రక్తం గడ్డ కట్టేందుకూ, కండరాలకు, గుండె పనితీరుకూ క్యాల్షియం అవసరమవుతుంది. పాలు, పెరుగు, ఐస్ క్రీమ్, గుడ్డు పచ్చసొన, క్యాబేజీ, పాలకూర తదితర పదార్థాల్లో క్యాల్షియం తగినంత లభిస్తుంది.

# 12 జ్యోతిర్లింగాలు ఎక్కడున్నాయో తెలుసా..? వాటి ప్రత్యేకత ఏంటి..?



శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో శివుని పూజలో పాల్గొంటారు. ఉపవాసం చేసి, రాత్రి జాగరణ చేస్తారు. ఈ సందర్భంలో 12 జ్యోతిర్లింగాల గురించి తెలుసుకోవడం ఎంతో ముఖ్యమైనది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఈ జ్యోతిర్లింగాలకు ప్రతి ఒక్కదానికి విశేషమైన ప్రత్యేకత ఉంది. జ్యోతిర్లింగాలు శివుని కాంతి రూపం అని చెబుతారు. ఈ 12 జ్యోతిర్లింగాలపై శివుని ప్రత్యేక ఆశీస్సులు ఉంటాయని అక్కడ పూజలు చేసిన వారికి శివుని కృప లభిస్తుందని భక్తులు నమ్ముతారు.

**సోమనాథ జ్యోతిర్లింగం..** గుజరాత్ లోని సౌరాష్ట్రంలో సోమనాథ జ్యోతిర్లింగం మొదటి జ్యోతిర్లింగంగా గుర్తించబడింది. ఇది శివుని ప్రధాన పూజా స్థలాలలో ఒకటి.

**మల్లికార్జున జ్యోతిర్లింగం..** శ్రీశైలం పర్వతంపై కృష్ణానది ఒడ్డున మల్లికార్జున జ్యోతిర్లింగం ఉంది.ఇది ఆంధ్రప్రదేశ్ లో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.

**మహాకాలేశ్వర జ్యోతిర్లింగం..** ఉజ్జయినిలో ఉన్న మహాకాలేశ్వర జ్యోతిర్లింగం దక్షిణాభిముఖంగా ఉన్న ఏకైక జ్యోతిర్లింగంగా ప్రసిద్ధి పొందింది. ఇది మధ్యప్రదేశ్ లో ఉంది.

**ఓంకారేశ్వర జ్యోతిర్లింగం..** ఓంకారేశ్వర జ్యోతిర్లింగం నర్మదా నది ఒడ్డున ఇండోర్ సమీపంలోని మాల్వా ప్రాంతంలో ఉంది.

**భీమాశంకర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని పూణే సమీపంలోని సహ్యాద్రి పర్వత శ్రేణులపై ఉన్న భీమాశంకర జ్యోతిర్లింగం కూడా ప్రధానంగా గుర్తించబడింది.

**కేదారనాథ జ్యోతిర్లింగం..** హిమాలయాల్లో కేదార్ పర్వతంపై ఉన్న కేదారనాథ జ్యోతిర్లింగం ఉత్తరాఖండ్ లో ప్రసిద్ధి చెందింది. ఇది అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా భావిస్తారు.

**కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం..** ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో ఉన్న కాశీ విశ్వనాథ జ్యోతిర్లింగం పవిత్ర కాశీలో ప్రసిద్ధి చెందినది. ఇది శివుని అతి ముఖ్యమైన పూజా స్థలాలలో ఒకటి.

**త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గోదావరి నది ఒడ్డున ఉన్న త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం ఎంతో విశిష్టమైనది.

**వైద్యనాథ జ్యోతిర్లింగం..** జార?ండ్ లోని దేవఘర్లో ఉన్న వైద్యనాథ జ్యోతిర్లింగం మత విశ్వాసాల ప్రకారం చితాభూమి అని పిలువబడింది. ఇది ప్రధాన జ్యోతిర్లింగాలలో ఒకటి.

**నాగేశ్వర జ్యోతిర్లింగం..** గుజరాత్ లో ద్వారకాపురి సమీపంలో ఉన్న నాగేశ్వర జ్యోతిర్లింగం శివుని ఇష్ట ప్రకారం ప్రసిద్ధి చెందింది.

**రామేశ్వర జ్యోతిర్లింగం..** తమిళనాడులోని రామనాథంలో ఉన్న రామేశ్వర జ్యోతిర్లింగం 11వ జ్యోతిర్లింగంగా గౌరవించబడింది.

**ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం..** మహారాష్ట్రలోని సంభాజీనగర్ లో దౌలతాబాద్ సమీపంలో ఉన్న ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం శివుని 12వ జ్యోతిర్లింగం.

# ఔషధ గుణాల రోజా....ఆరోగ్యానికి రాజా

చూడగానే ఎంతో అందంగా కన్పించే రోజా పూలకు ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అవి అందానికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు. రోజా రేకులను తినడం వల్ల పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో ఒకసారి చూద్దాం...

**వీర్యవృద్ధి :** రోజా రేకులు మీ శృంగార జీవితానికి చాలా దోహదం చేస్తాయి. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, రోజా రేకులను రోజూ గుప్పెడు తింటూ వస్తే అవి మన శరీరంలోని దోషాలను పోగొడుతాయి. తద్వారా రక్తశుద్ధి జరుగుతుంది. అంతేకాక సహజంగానే వీటికి వీర్యవృద్ధిని కలిగించే గుణముంది.

**మొటిమలు, నల్లమచ్చలు మటుమాయం :** యుక్త వయసులో హార్మోన్ల ప్రభావంతో యువతీ యువకులకు మొహంపై వచ్చే మొటిమలు, తద్వారా ఏర్పడే నల్లమచ్చలను పోగొట్టడంలో రోజా రేకులు సమర్థవంతంగా పనిచేస్తాయి. రేకులను నీటిలో బాగా మరిగించాలి. తర్వాత వాటిని బయటకు తీసి ముద్దగా నూరాలి. దీనికి



ముల్తానీ మట్టి కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వారంలో ఒక్కసారి మీ మొహంపై రాసుకుంటే సత్ఫలితం ఉంటుంది. క్రమేపీ నల్లమచ్చలు తగ్గిపోవడం మీరు గుర్తించవచ్చు. అంతేనా...రోజా రేకులు మీ మొహ చర్మాన్ని ఆరోగ్యవంతంగా కూడా ఉంచడంలో ఇవెంతగానో దోహదపడతాయి.

**రోజా రేకుల కషాయం :** రోజా రేకులతో తయారు చేసే కషాయం కూడా ఆరోగ్యానికి మంచిదే. మార్కెట్లలో లభించే ఔషధాల కంటే కూడా ఇది బాగా పనిచేస్తుంది. మీ చర్మానికి మెరుపును అందిస్తుంది. చర్మంపై ప్రధానంగా మొహంపై మొటిమల వల్ల ఏర్పడిన కూపములను ఇది తగ్గిస్తుంది. దీనిని మీరు మీ ఇంట్లోనే స్వయంగా తయారు చేసుకోవచ్చు. మీకు కావాల్సిందల్లా రోజా రేకులు, నీరు మాత్రమే.

**మనసుకు ప్రశాంతత :** రోజా పూల నుండి వచ్చే సువాసనను ఆస్వాదించడం వల్ల మీకు శారీరకంగానే కాక మీ మనసుకు కూడా ప్రశాంతత చేకూరుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి దోహదపడుతుంది. వేడి నీటిలో రోజా రేకులతో పాటు కొంత బాత్ సాల్ట్ని కలిపాలి. ఈ మిశ్రమాన్ని ఒక పద్ధతి ప్రకారం, మీరు గనుక పీల్చితే తప్పకుండా ఉపశమనం లభించి, చురుగ్గా మారుతారు.

**నాజూకుతనానికి :** రోజా రేకుల్లో ఉండే పదార్థాలు నాజూకుతనానికి బాగా ఉపయోగపడుతాయి. కొద్దిగా మెంతులు, రోజా రేకులు కలిపి చేసుకున్న పేస్టును తినడం లేదా రోజా రేకులతో కాచిన కషాయాన్ని తాగినా మీరు సన్నబడతారు. అంతేకాక రోజా రేకులు జీవక్రియను మెరుగుపరుస్తాయి. తద్వారా మీరు సన్నబడే అవకాశముంటుంది.

# ఓటీపీలు చెప్పకపోయినా.. మీ బ్యాంకు ఖాతా హ్యాక్.. అర్జెంటుగా ఈ టిప్స్ తెలుసుకోకపోతే డేంజర్..

సైబర్ నేరగాళ్లు మీ బ్యాంకు అకౌంట్‌లో డబ్బు కొట్టేయడానికి సరికొత్త మార్గాలు వెతుక్కుంటు న్నారు. ఇప్పుడు వాళ్లకు మీ మనీ కాజేయడానికి మీ మొబైల్‌కు వచ్చే ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు కూడా అవసరం లేదు. ఇటీవల కాలంలో ఈ కేటుగాళ్లు మీకు బ్యాంకుల నుంచి వచ్చినట్లుగా నకిలీ మెసేజ్‌లు పంపిస్తున్నారు. మీరు పొరపాటున ఆ లింకులపై క్లిక్ చేశారో అంతే సంగతులు, మీ ఖాతాలోని డబ్బు క్షణాల్లో మాయం అవుతుంది.ఆమెకు మీరు ఒక బహుమతి గెలుచుకున్నారని మెసేజ్ వచ్చింది. కానీ ఆ మెసేజ్‌లో ఉన్న ఒక చిన్న తప్పును ఆమె గమనించింది. అనుమానం రావడంతో ఆ మోసం నుంచి ఆమె తప్పించుకోగలిగింది. కానీ అందరికీ ఆమెలాంటి పరిశీలన ఓపిక తెలివి ఉండకపోవచ్చు. సురక్షితంగా ఉండాలంటే ఏం చేయాలి.. ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసినా, మెసేజ్‌లు పంపినా చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ లాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ షేర్ చేసుకోవద్దు. అది ఎంత నమ్మకంగా అనిపించినా తొందరపడొద్దు. డిస్కౌంట్లు, వోచర్లు, క్యాష్ రివార్డులు అంటూ ఆఫర్లు ఇచ్చే లింకులపై అస్సలు క్లిక్ చేయవద్దు.అవి మిమ్మల్ని ట్రాప్ చేయడానికే అని గుర్తుంచుకోవాలి. యాప్స్ డౌన్‌లోడ్ చేసుకునేటప్పుడు నమ్మకమైన ప్లే స్టోర్ లేదా




యాప్ స్టోర్ వంటి వాటి నుంచే చేసుకోవాలి. ఎక్కడ పడితే అక్కడ దొరికే యాప్స్ అస్సలు వద్దు. ఎందుకంటే ఆ యాప్‌లు మీ ఫోన్ కెమెరా, ఫొటో గ్యాలరీ వంటి వాటికి యాక్సెస్ తీసుకుంటాయి.వాటితో స్కామర్లు కేవైసీ మోసాలు చేస్తారు. ఒకవేళ మీకు ఏదైనా అనుమానాస్పదమైన ఫోన్ కాల్ వస్తే, వెంటనే స్పందించవద్దు. ముందు ఆ విషయాన్ని అధి కారిక మార్గాల ద్వారా క్రాస్ చెక్ చేసుకోవాలి. అవసరమైతే వస్తే అధికారులకు ఫోన్ చేయాలి. అప్పుడే మోసాల బారిన పడకుండా సురక్షితం గా ఉండగలరు. కాల్ మెర్జింగ్ స్కామ్ ఈ ట్రిక్‌లో స్కామర్ మీకు ఫోన్ చేస్తాడు. తెలిసిన వ్యక్తిలా మాట్లాడుతూ ఏదో ఒక ఈవెంట్ కవర్ చేయమని అడుగుతాడు. మీరు మాట్లాడుతుండగానే మరో నంబర్ నుంచి మీకు కాల్ వస్తుంది. అప్పుడు స్కామర్ రెండో కాల్ ఏదో వీఐపీ నుంచి అని నమ్మించి, రెండు కాల్స్‌ను మెర్జ్ చేయమని అడుగుతాడు. మీరు మెర్జ్ చేయగానే, హ్యాకర్ మీ మాటలు వింటూ ఉంటాడు. మీరు బ్యాంకు నుంచి గానీ, వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి యాప్‌ల నుంచి గానీ వచ్చే ఓటీపీలను చెప్పేస్తే అవి వాళ్లకు తెలిసిపోతాయి. అంతే, మీ అకౌంట్లు హ్యాక్ చేసి డబ్బు కొట్టేస్తారు. మీ ఫ్రెండ్‌కి ఫ్రెండ్‌ని అని కూడా చెప్తారు జాగ్రత్త. మాల్వేర్ స్కామ్ హ్యాకర్లు ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీ ఫైల్స్‌లో, రిమోట్ యాక్సెస్ ట్రోజన్‌లు )లో మాల్వేర్‌ను దాచిపెడతారు. ఈ మాల్వేర్‌తో స్కామర్లు మీ ఫోన్‌ను మీకు తెలియకుండానే కంట్రోల్ చేయగలరు. ఉదాహరణకు, గతేడాది మే 21న హసన్ సబ్-డివిజన్‌కు చెందిన ఒక డీఎస్పీ ఏకంగా రూ.15.98 లక్షలు పోగొట్టుకున్నారు. ఆయన ఒక నేషనలైజ్డ్ బ్యాంకు నుంచి వచ్చినట్లుగా ఉన్న మెసేజ్‌లోని లింక్ ద్వారా ఒక యాప్ ఇన్‌స్టాల్ చేసుకు న్నారు. ఆ లింక్‌లో మాల్వేర్ ఉండటంతో, హ్యాకర్లు ఆయన ఫోన్‌లోకి ఈజీగా ఎంటర్ అయిపోయారు.

# ఆ మ్యాచ్ తో టెస్ట్ క్రికెట్ కు బుమ్రా గుడ్ బై




జస్ ప్రీత్ బుమ్రా గురించి ఒక సంచలన వార్త బయటకు వచ్చింది. టీమిండియా మాజీ క్రికెటర్ ఒకరు, బుమ్రా టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవచ్చని చెప్పారు. దీనికి కారణాన్ని కూడా వివరించారు. లార్డ్స్ టెస్ట్ మ్యాచ్‌లో 7 వికెట్లు తీసిన భారత జట్టు ఫాస్ట్ బౌలర్, మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో మాత్రం పూర్తిగా తేలిపోయాడు. జస్ ప్రీత్ బుమ్రా ఈ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్‌పై ఇప్పటివరకు ఒకే వికెట్ తీశాడు. అతను ఆడుతున్నంతసేపు తన రిథమ్ పట్టుకోవడానికి కష్టపడ్డాడు. ఈ సమయంలో అతను పూర్తిగా ఫిట్‌గా కనిపించలేదు, దీనివల్ల తన లెవల్ కు తగ్గట్లు స్పీడుతో బౌలింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ అతని గురించి షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. టీమిండియా మాజీ బ్యాట్స్‌మెన్ మహ్మద్ కైఫ్, జస్ ప్రీత్ బుమ్రా గురించి పెద్ద వ్యాఖ్యలు చేశాడు. బుమ్రా త్వరలోనే టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవచ్చని కైఫ్ అన్నాడు. "టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా రాబోయే టెస్ట్ మ్యాచ్‌లలో ఆడకపో వచ్చు, అతను రిటైర్మెంట్ కూడా తీసుకోవచ్చు" అని కైఫ్ అన్నాడు. బుమ్రా గాయాలతో బాధ పడుతున్నాడని, అందుకే అతను తన రిథమ్ లో కనిపించడం లేదని చెప్పాడు. బుమ్రా చాలా ఆత్మగౌరవం ఉన్న వ్యక్తి అని, ఒకవేళ తను నూటికి నూరు శాతం ఇవ్వలేకపోతే, దేశానికి మ్యాచ్‌లు గెలిపించలేకపోతే, అప్పుడు తనే ఆడనని చెప్తాడని నాకు అనిపిస్తుంది అని కైఫ్ అన్నాడు. వికెట్లు తీయకపోవడం ఒక విషయం అయితే, మాంచెస్టర్ టెస్ట్‌లో అతను బౌలింగ్ చేసిన వేగం చాలా తక్కువగా ఉందని కైఫ్ అన్నాడు. మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో వికెట్ కీపర్ అతని బంతిని అందుకోవడానికి ముందుగా డ్రైవ్ చేసి క్యాచ్ పట్టిన తీరు, బుమ్రా పూర్తిగా ఫిట్‌గా లేదని సూచిస్తుంది. బుమ్రా ఫిట్‌గా ఉంటే, అతను ఎప్పుడు కావాలంటే అప్పుడు వికెట్లు తీయగలడని కైఫ్ అన్నాడు. "బుమ్రాలో ఇప్పటికీ దేశం కోసం ఆడే ప్యాషన్ అలాగే ఉంది, కానీ అతను తన శరీరం, ఫిట్‌నెస్‌తో ఓడిపోయాడు. అతని శరీరం సహకరించడం లేదు. కాబట్టి అతను టెస్ట్ క్రికెట్ ఆడటానికి నిరాకరించవచ్చని నాకు అనిపిస్తుంది" అన్నారు .రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఆర్. అశ్విన్ తర్వాత బుమ్రా కూడా టెస్ట్ జట్టులో కనిపించకపోవచ్చని కైఫ్ అన్నాడు. అభిమానులు వీరు లేకుండా టెస్ట్ క్రికెట్ చూడటానికి అలవాటు పడాల్సి ఉంటుంది. కైఫ్ మాట్లాడుతూ.. "నాకు అనిపించినది తప్పు కావాలని నేను కోరుకుంటున్నాను, బుమ్రా టెస్ట్ క్రికెట్‌లో భవిష్యత్తులోనూ ఆడాలి. కానీ ఈ సమయంలో అతను టెస్ట్ క్రికెట్‌ను అస్సలు ఎంజాయ్ చేయడం లేదు, అతని శరీరం అలసిపోయినట్లు కనిపిస్తుంది." ఈ టెస్ట్ సిరీస్‌లో జస్ ప్రీత్ బుమ్రా ఇప్పటివరకు 13 వికెట్లు తీసినప్పటికీ, మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లో మాత్రం అతను అస్సలు రిథమ్ లో కనిపించడం లేదు.

# రూ.8.67 లక్షల కోట్లు ఒక్కరోజే
# సెన్సెక్స్ 721 పాయింట్లు పతనం



ముంబై, : దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ స్థాయిలో నష్టాలపాలయ్యాయి. దీంతో కేవలం రెండు రోజుల్లోనే మదుపరుల సంపద దాదాపు రూ.9 లక్షల కోట్లు హరించుకుపోయింది. శుక్రవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 721.08 పాయింట్లు లేదా 0.88 శాతం పడిపోయి నెల రోజుల కనిష్ఠాన్ని తాకుతూ 81,463.09 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 786.48 పాయింట్లు దిగజారింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 225.10 పాయింట్లు లేదా 0.90 శాతం కోల్పోయి నెల రోజుల కనిష్ఠ స్థాయిని సూచిస్తూ 24,837 వద్ద నిలిచింది. గురువారం సెన్సెక్స్ 542.47 పాయింట్లు, నిఫ్టీ 157.80 పాయింట్లు పడిపోయాయి. సెల్లింగ్ ప్రెషర్‌తో.. మదుపరులు లాభాల స్వీకరణకు పెద్దపీట వేయడంతో ఆర్థిక, ఐటీ, చమురు-గ్యాస్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి నెలకొన్నది. దీనికితోడు విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవడంతో మార్కెట్లు మరింతగా నష్టపోయాయని తాజా ట్రేడింగ్ సరళిని ఈక్విటీ విపణుల్లోని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రంగాలవారీగా.. యుటిలిటీస్, పవర్, చమురు-గ్యాస్, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్, ఐటీ, మెటల్ రంగాల షేర్లు 2.37 శాతం నుంచి 1.64 శాతం వరకు నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్‌లో నమోదైన సంస్థల్లో బజాజ్ ఫైనాన్స్ షేర్ విలువ గరిష్ఠంగా 4.73 శాతం పడిపోయింది. క్యూ1 ఆర్థిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు పెట్టుబడులకు ఆసక్తి చూపలేదు. పవర్‌గ్రిడ్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్, టాటా మోటర్స్, ఎన్టీపీసీ, అదానీ పోర్ట్స్ షేర్ల విలువ కూడా పెద్ద ఎత్తునే దిగజారింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.88 శాతం, మిడ్‌క్యాప్ 1.46 శాతం చొప్పున క్షీణించాయి. రూ.8,67,407 కోట్లు ఆవిరిగత రెండు రోజుల్లో స్టాక్ మార్కెట్లలో నమోదైన నష్టాలు.. లక్షల కోట్ల రూపాయల్లో మదుపరుల సంపదను ఆవిరి చేశాయి. వరుసగా గురు, శుక్రవారాల్లో సెన్సెక్స్ 1,263.55 పాయింట్లు, నిఫ్టీ 382.90 పాయింట్లు క్షీణించాయి. ఈ నేపథ్యంలో బీఎస్ఈ నమోదిత ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల మార్కెట్ విలువ రూ.8,67, 406.75 కోట్లు హరించుకుపోయి రూ.4,51, 67,858. 16 కోట్ల (5.22 ట్రిలియన్ డాలర్ల)కు పరిమితమైంది. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) గడిచిన రెండు రోజుల్లో రూ.4,500 కోట్లకుపైగా పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం గమనార్హం. క్రమేణా క్షీణిస్తున్న ఫారెక్స్ నిల్వలుదేశంలో విదేశీ మారకం (ఫారెక్స్) నిల్వలు ఈ నెల 18తో ముగిసిన వారం రోజుల్లో మరో 1.183 బిలియన్ డాలర్లు క్షీణించాయి. దీంతో 695.489 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని ఆర్బీఐ శుక్రవారం ప్రకటించింది. అంతకుము ందు వారం కూడా 3.064 బిలియన్ డాలర్లు పడిపోయాయి.

# వీళ్ల చేతిలో బాల్ పడితే బ్యాటర్ పక్కా
# ఫెవీలియన్ కే టాప్ 5 వికెట్ కీపర్లు వీళ్లే



క్రికెట్ మైదానంలో ప్రతి బంతికి యాక్టివ్ గా ఉండే ఆటగాడు ఎవరైనా ఉన్నారంటే అది కచ్చితంగా వికెట్ కీపరే. ఏ మ్యాచ్‌లోనైనా వికెట్ కీపర్ పట్టే ఒక క్యాచ్ లేదా చేసే ఒక స్టంపింగ్ మ్యాచ్ రిజల్ట్ పూర్తిగా మార్చేయగలదు. వన్డే ఇంటర్నేషనల్ క్రికెట్ సుదీర్ఘ చరిత్రలో చాలా మంది గొప్ప వికెట్ కీపర్లు వచ్చారు, కానీ కొందరు మాత్రమే తమ అద్భుతమైన క్యాచ్ పట్టే నైపుణ్యంతో రికార్డులు సృష్టించారు. వన్డే క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన టాప్-5 వికెట్ కీపర్లు ఎవరో ఈ వార్తలో తెలుసుకుందాం. వన్డే క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన టాప్ 5 వికెట్ కీపర్లు:ఆడమ్ గిల్‌క్రిస్ట్ - ఆస్ట్రేలియాఆస్ట్రేలియాకు చెందిన దిగ్గజ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్, 1996 నుండి 2008 వరకు ఆడిన 287 మ్యాచ్‌లలో 417 క్యాచ్‌లు పట్టాడు. మొత్తం 472 మందిని ఔట్ చేయడంలో పాలు పంచుకున్నాడు (క్యాచ్‌లు o స్టంపింగ్‌లు). ప్రతి ఇన్నింగ్స్‌లో అతని సగటు 1.679 డిస్మిస్సల్స్. అతను ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 6 క్యాచ్‌లు పట్టి రికార్డు సృష్టించాడు. మార్క్ బౌచర్- దక్షిణా ఫ్రికాదక్షిణాఫ్రికాకు చెందిన నమ్మకమైనవన్డే క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన వికెట్ కీపర్ మార్క్ బౌచర్ ఈ జాబితాలో రెండో స్థాన ంలో ఉన్నాడు. అతను 295 వన్డేలలో 402 క్యాచ్‌లు పట్టి, మొత్తం 424 మంది ఆటగాళ్లను పెవిలియన్ పంపాడు. ప్రతి ఇన్నింగ్స్‌కు 1.462 డిస్మిస్సల్స్ సగటుతో బౌచర్, గిల్‌క్రిస్ట్‌కు గట్టి పోటీ ఇచ్చాడు. కుమార్ సంగక్కర - శ్రీలంకశ్రీలంకకు చెందిన గొప్ప వికెట్ కీపర్-బ్యాటర్ కుమార్ సంగక్కర, 404 మ్యాచ్‌లలో 353 ఇన్నింగ్స్‌లలో వికెట్ కీపింగ్ చేశాడు. అతను మొత్తం 383 క్యాచ్‌లు పట్టి బ్యాటర్లను వెనక్కి పంపాడు. స్టంపింగ్‌లతో కలిపి మొత్తం 482 మందిని ఔట్ చేశాడు. అతని ప్రతి ఇన్నింగ్స్ సగటు 1.365 డిస్మిస్సల్స్. ఎంఎస్ ధోని భారత్భారత్ అత్యంత సక్సెస్ ఫుల్ కెప్టెన్లలో ఒకరైన ఎంఎస్ ధోని, తన కెప్టెన్సీతో పాటు వికెట్ల వెనుక కూడా అద్భుతాలు చేశాడు. 350 వన్డేలలో అతను 321 క్యాచ్‌లు పట్టి, మొత్తం 444 మందిని ఔట్ చేయడంలో పాలుపంచుకున్నాడు. స్టంపింగ్‌లలో అయితే అతను అందరికంటే ముందు ఉన్నాడు. అతను మొత్తం 123 స్టంపింగ్‌లు చేసి, ఇప్పటివరకు రికార్డు సృష్టించాడు. అతని డిస్మిస్సల్ సగటు ప్రతి ఇన్నింగ్స్‌కు 1.286. ముష్ఫికర్ రహీమ్ బంగ్లాదేశ్బంగ్లాదేశ్‌కు చెందిన ముష్ఫికర్ రహీమ్, 274 మ్యాచ్‌లలో 258 ఇన్నింగ్స్‌లలో వికెట్ కీపింగ్ చేశాడు. అతను 241 క్యాచ్‌లు పట్టి, మొత్తం 297 మందిని ఔట్ చేశాడు. అతని ప్రతి ఇన్నింగ్స్ సగటు 1.151 డిస్మిస్సల్స్. ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 5 క్యాచ్‌లు పట్టిన రికార్డు కూడా అతని పేరు మీద ఉంది. ఇది అతన్ని ఈ జాబితాలో ఐదో స్థానంలో నిలిపింది.

# యులిప్ ప్లాన్ గురించి విన్నారా ఒకే
# పాలసీలో బీమా పెట్టుబడి ప్రయోజనాలు




మనలో చాలామందికి పెట్టుబడి, బీమా వంటి విషయం అంతగా అర్థం కావు. అందుకే ఎందులో పొదుపు చేయాలి? ఏ ఇన్సూరెన్స్ ప్లాన్ మంచిది? అనే ప్రశ్నలు తలెత్తుతుంటాయి. అలాగే మార్కెట్లో ఎన్ని రకాల పాలసీలు ఉన్నాయో సరిగా అవగాహన ఉండదు. అయితే, రిస్క్ లేకుండా ఇన్వెస్ట్‌మె ంట్, ఇన్సూరెన్స్ ప్రయోజనాలు ఒకే పథకం ద్వారా పొందవచ్చని మీకు తెలుసా? ఈ రెండు ప్రయోజనాలను అందిస్తున్న ఆ పాలసీ పేరే యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్. మరి, ఈ స్కీం ద్వారా ఏఏ ప్రయోజనాలు ఉంటాయో.. తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో చూద్దాం. యులిప్ ద్వారా మీరు స్టాక్ మార్కెట్ లేదా డెట్ ఫండ్లలో పెట్టుబడి పెడతారు. మీకు బీమా కవరేజ్ కూడా లభిస్తుంది. కానీ ప్రతి పెట్టుబడి లాగే దీనికి స్వంత ప్రయోజనాలు ఉంటాయి. అలాగే కొన్ని జాగ్రత్తలు కూడా అవసరం. యులిప్ అంటే ఏమిటి ఇది బీమా, పెట్టుబడి రెండింటి ప్రయోజనాలను అందించే జీవిత బీమా పాలసీ. ఇది (భారత బీమా నియంత్రణ అభివృద్ధి ప్రాధికార సంస్థ) ద్వారా నియంత్రించబడుతుంది. మీరు చెల్లించే ప్రీమియంలో కొంత భాగం మీ జీవిత బీమా కవర్ కోసం ఉపయోగిస్తారు సాంప్రదాయ బీమా పాలసీలు,లతో పోలిస్తే యులిప్ మీ కుటుంబానికి ఆర్థిక భద్రతను అందిస్తుంది. మిగిలిన డబ్బును ఈక్విటీ, డెట్ లేదా మనీ మార్కెట్ ఫండ్స్ వంటి వివిధ ఫండ్లలో పెట్టుబడి పెడతారు. ఉదాహరణకు మీ వయసు 35 సంవత్సరాలు అనుకుంటే.. మీరు 20 సంవత్సరాలకు కొనుగోలు చేశారని అనుకుందాం. దానికి మీరు రూ.50,000 వార్షిక ప్రీమియం చెల్లిస్తారు. ఈ రూ.50,000 నుంచి దాదాపు రూ.5,000 బీమా కవర్, ఇతర ఖర్చుల కోసం తీసేస్తే మిగిలిన రూ.45,000 ఎంచుకున్న ఫండ్‌లో పెట్టుబడి పెడతాం. ప్రీమియం పంపిణీమీరు ప్రీమియం చెల్లించినప్పుడు ఒక భాగం జీవిత బీమా కవర్ కోసం వెళుతుంది. మిగిలిన భాగం మీరు ఎంచుకున్న ఫండ్‌లో పెట్టుబడికి పోతుంది. మీ ప్రాధాన్యత ప్రకారం ఈక్విటీ, డెట్ లేదా మిశ్రమ నిధులను ఎంచుకోవచ్చు యూనిట్లను పొందడంపెట్టుబడి పెట్టిన మొత్తాన్ని యూనిట్లుగా మారుస్తారు. ప్రతి యూనిట్ విలువను దానిఆధారంగా నిర్ణయిస్తారు. ఉదాహరణకు, రూ. 100 అనుకుందాం. మీరు రూ. 40,000 పెట్టుబడి పెడితే మీకు 400 యూనిట్లు లభిసాయి. మార్కెట్ పనితీరు ప్రకారం మారుతుంది. మీ యూనిట్ల సంఖ్యను తో గుణించడం ద్వారా మీ ఫండ్ మొత్తం విలువను లెక్కిస్తారు. రూ. 1000కి పెరిగితే, మీ 400 యూనిట్ల విలువ రూ. 4,00,000 అవుతుంది పాలసీదారు మరణిస్తేఒకవేళ పాలసీదారు చనిపోతే నామినీకి మరణానంత ప్రయోజనాలు దక్కు తాయి. హామీ ఇచ్చిన మొత్తం (భీమా మొత్తం) లేదా నిధి విలువ ఏదైనా కావచ్చు. ఏది ఎక్కువైతే అది కావచ్చు లేదా కొన్ని పథకాలలో, అది రెండింటి మొత్తం కావచ్చు. ఉదాహరణకు, బీమా మొత్తం రూ. 5,00,000. ఫండ్ విలువ రూ. 6,00,000 అనుకుందాం. లబ్ధిదారుడు రూ. 6,00,000 (ఏది ఎక్కువైతే అది) లేదా రూ. 11,00,000 (రెండింటి మొత్తం, పాలసీ రకాన్ని బట్టి) పొందవచ్చు. మెచ్యూరిటీ ప్రయోజనంపాలసీ వ్యవధి ముగింపులో మీకు పూర్తి ఫండ్ విలువ లభిస్తుంది. ఉదాహరణకు, మెచ్యూరిటీ సమయంలో రూ. 700 ఉండి 1800 యూనిట్లు ఉంటే మీకు రూ. 12,60,000 అందుతాయి. అదనపు ప్రయోజనాలు లో మీరు టాప్-అప్ ప్రీమియంలను కూడా చెల్లించవచ్చు, దీని వలన మీరు ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టవచ్చు. మీ పెట్టుబడిని ఒక ఫండ్ నుండి మరొ క ఫండ్‌కు మార్చవచ్చు. లాక్-ఇన్ వ్యవధి తర్వాత పాక్షిక ఉపసంహరణలు చేయవచ్చు. (కొంత డబ్బును ఉపసంహరించుకోవచ్చు). వల్ల కలిగే ప్రయోజ నాలు ఏమిటిపెట్టుబడి, బీమా కలయికజీవిత బీమా మరియు ఒకే పాలసీలో పెట్టుబడి రెండింటి ప్రయోజనాన్ని అందిస్తుంది. ఇది వేర్వేరు ఉత్పత్తులను కొనుగోలు చేయ వలసిన అవసరాన్ని తొలగిస్తుంది. మార్కెట్-లింక్డ్ రిటర్న్స్ డబ్బు మార్కెట్లో ముఖ్యంగా ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడి పెడతారు. ఇవి దీర్ఘకాలికంగా మంచి రాబడిని అందించగలవు. ద్రవ్యోల్బణాన్ని కూడా అధిగమించగలవు. సౌలభ్యంరిస్క్ తీసుకునే సామర్థ్యాన్ని బట్టి నిధు లను ఎంచుకోవచ్చు. ఎప్పటికప్పుడు నిధులు ఒక ఫండ్ నుంచి మరొక ఫండ్‌కు మారవచ్చు. సాధారణంగా, అటువంటి స్విచ్‌లపై మూలధన లాభాల పన్ను విధించబడదు. పాక్షిక ఉపసంహరణలు సాధ్యమే5 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధి పూర్తయిన తర్వాత, అత్యవసర అవసరాల కోసం మీరు మీ నిధి నుండి కొంత డబ్బును ఉపసంహరించుకోవచ్చు. అయితే, ఇది మీ బీమా కవరేజీని ప్రభావితం చేయవచ్చు. పన్ను ప్రయోజనాలుఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80%జ% కింద మీరు 1.5 లక్షల వరకు ప్రీమియంపై పన్ను మినహాయింపు పొందుతారు. అయితే ప్రీమియం హామీ ఇచ్చిన మొత్తంలో 10% కంటే ఎక్కువ కాదు. మెచ్యూరిటీ సమయంలో అందుకున్న మొత్తం సెక్షన్ 10(10%ణ%) కింద కూడా పన్ను రహితంగా ఉండవచ్చు.

# లీగ్ మ్యాచ్‌ల నిర్వహణకు ఏకసభ్య కమిటీ
# హెచ్‌సీఏకు హైకోర్టు ఆదేశం




హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిర్వహణపై ఆరోపణలు వచ్చినందున ఈనెల 28వ తేదీ వరకు సెలక్షన్ కమిటీని ఎంపిక చేయవద్దని హైకోర్టు మధ్యంతర ఆదేశాలను జారీ చేసింది. 2024-26 సంవ త్సరాలకు లీగ్ మ్యాచ్‌ల నిర్వహణ పర్యవేక్షణ బాధ్యతలను చూసేందుకు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావుకు అప్పగించింది. గతంలో జస్టిస్ లావు నాగేశ్వర్‌రావు పర్యవేక్షణలో జరిగినట్లుగానే ఈసారి జస్టిస్ పి.నవీన్‌రావు ఆధ్వర్యంలో లీగ్ మ్యాచ్‌లు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక మధ్యంతర ఆదేశాలను జారీ చేశారు. హెచ్‌సీఏ ఆర్థిక వ్యవహారాల్లో జరిగిన అక్రమాలపై సీబీఐతో దర్యాప్తునకు ఆదేశం చాలంటూ సఫిల్‌గూడ క్రికెట్ అసోసియేషన్ వేసిన పిటిషన్‌లోని ఆరోపణలకు వివరణ ఇవ్వాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను ఈనెల 28వ తేదీకి వాయిదా వేశారు. తదుపరి విచారణ వరకు సెలక్షన్ కమిటీలను ఎంపిక చేయరాదన్నారు.

# టెక్స్‌టైల్‌రంగంలో పెట్టుబడులు పెట్టండి



హైదరాబాద్: ఇతర రాష్ట్రాలతో పోలిస్తే టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. అవుతుంది పాలసీదారు మరణిస్తేఒకవేళ పాలసీదారు చనిపోతే నామి నీకి మరణానంత ప్రయోజనాలు దక్కు తాయి. హామీ ఇచ్చిన మొత్తం (భీమా మొత్తం) లేదా నిధి విలువ ఏదైనా కావచ్చు. ఏది ఎక్కువైతే అది కావచ్చు లేదా కొన్ని పథకాలలో, అది రెండింటి మొత్తం కావచ్చు. ఉదాహరణకు, బీమా మొత్తం శుక్రవారం సచివాలయంలో తైవాన్ టెక్స్‌టైల్ ఫెడరేషన్ (టీటీఎఫ్) అధ్యక్షుడు జస్టిన్ వాంగ్ నేతృత్వంలో 11 మంది ప్రతినిధుల బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వల్పకాలంలోనే టెక్స్‌టైల్ రంగంలో ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఎదిగిందని, రాష్ట్ర పారిశ్రామిక జీఎస్‌వీఏ 2024-25లో రూ.2.77 లక్షల కోట్లుగా ఉందని చెప్పారు. ఇందులో టెక్స్‌టైల్ రంగం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.


# వేద కృష్ణమూర్తి వీడ్కోలు



న్యూఢిల్లీ: భారత మహిళల జట్టు మిడిలార్డర్ బ్యాటర్ వేద కృష్ణ మూర్తి క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. 2017 వన్డే వరల్డ్‌కప్, 2020 టీ20 వరల్డ్‌కప్‌ల్లో రన్నరప్‌గా నిలిచిన భారత జట్టులో వేద సభ్యురాలు. కర్ణాటకలోని కడురు అనే చిన్న పట్టణం నుంచి భారత జట్టు జెర్సీని ధరించే స్థాయికి ఎదిగినందుకు సంతోషంగా ఉందని 32 ఏళ్ల వేద పేర్కొంది. 2011లో అరంగేట్రం చేసిన వేద.. భారత్ తరఫున ఐదేళ్ల క్రితమే చివరి మ్యాచ్ ఆడింది. మొత్తంగా తన కెరీర్‌లో 48 వన్డేల్లో 829, 76 టీ20ల్లో 875 రన్స్ సాధించింది.


ఆదివారం, జులై 27, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# సినిమా సక్సెస్ అనేది ఒక్కరితో వచ్చేది కాదు
# ఫెయిల్యూర్ కూడా అంతే



సినిమా అంటే హీరోహీరోయిన్ మాత్రమే కాదు. కథ నుంచి ఆర్టిస్ట్‌ల వరకూ వెనక చాలా మందే ఉంటారు. సినిమా హిట్ అయితే క్రెడిట్ హీరోకి ఇస్తారు.. ఫెయిల్యూర్‌ను మాత్రం హీరోయిన్‌పై రుద్దేస్తారు. పైగా ఐరన్ లెగ్ అనే ట్యాగ్‌లు కూడా ఇస్తారు. ఇదే మాట హీరోలను ఎందుకు అనలేకపోతున్నారు' అంటూ తన కెరీర్ బిగినింగ్ డేస్‌ను గుర్తు చేసుకున్నారు శృతీహాసన్. ఒక్క సినిమా చేస్తే చాలనుకుని వచ్చి హీరోయిన్‌గా స్థిరపడిపోయానని చెబుతున్నారు శ్రుతీహాసన్ఆమె మల్టీటాలెంటెడ్ పర్సన్ అన్న సంగతి తెలిసిందే. నటిగానే కాకుండా, గాయనిగా, సంగీత దర్శకురాలిగా నిరూపించుకున్నారు. అంతే కాదు.. ఆమెకు రచన, దర్శకత్వం పైన కూడా మక్కువ ఉంది. ఇప్పటికే పలు పాటలు, కవితలు రాశారు. ఇక దర్శకత్వం ఒకటే మిగిలి ఉంది. సినిమా విషయానికొస్తే త్వరలో 'కూలీ' ( సినిమాతో ప్రేక్షకులను పలకరించనుంది శ్రుతీ. ఇప్పుడామె అగ్ర కథానాయిక. కానీ ఒకప్పుడు ఐరెన్ లెగ్ అనే ట్యాగ్‌తో పిలవబడిన నటి. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో కెరీర్ బిగినింగ్ డేస్ గురించి చెప్పుకొచ్చారు. 'నేను కమల్ హాసన్ కూతురు అనే బ్యాగ్రౌండ్‌తో వచ్చినా.. స్వతహానే ఎదిగాను. నాన్న స్టార్‌డమ్ నేను ఇండస్ట్రీలోకి రావడం వరకే ఉపయోగించుకున్నా. ఆ తర్వాత నా దారి నేనే వెతుకున్నా. ప్రతి ఒక్కరిలో ఓ టాలెంట్ ఉంటుంది. ఎవరి ప్రత్యేకతలు వారివి. పోలికలు ఉండకూడదు. నేను ఒక్క సినిమాలో నటిస్తే చాలనుకుని వచ్చా. ఇప్పుడు ఇండస్ట్రీలోకి వచ్చి 15 ఏళ్లు, 40కి పైగా చిత్రాలు పూర్తి చేశా. నటిని కావాలనే ఆలోచన నాకు ఎప్పుడూ లేదు. దర్శకత్వం, రచన అంటే ఇష్టం. నా కథలను నేనే ఎంపిక చేసుకునేదాన్ని. సంతకం చేసిన తర్వాత నాన్నతో చెప్పేదాన్ని. నా పేరెంట్స్ ఎప్పుడూ నా నిర్ణయాలను తప్పుపట్టలేదు' శ్రుతీహాసన్ చెప్పారు. 'గబ్బర్ సింగ్' కంటే ముందు తెలుగులో నటించిన రెండు చిత్రాలు 'అనగనగా ఓ ధీరుడు', 'ఓ మై ఫ్రెండ్' ఫ్లాప్ టాక్ తెచ్చుకున్నాయి. అది నా వల్ల జరిగిన నష్టం కాదు. నాకు చెప్పిన కథతో నటించుకుంటూ వెళ్లాను. ఆ సినిమా ఫ్లాప్ కావడంతో నాపై ఐరన్ లెగ్ అనే ముద్ర వేశారు. ఒక సినిమా సక్సెస్, ఫెయిల్యూర్ ఏ ఒక్కరి చేతిలో ఉండదు. హిట్ అయితే హీరో వల్ల అని, ఫెయిల్ అయితే మీరోయిన్ వల్లే అని కామెంట్స్ చేస్తారు. ఆ తర్వాత పవన్ కల్యాన్‌తో 'గబ్బర్ సింగ్' చేశా. అది ఎంత పెద్ద హిట్టో తెలిసిందే. అప్పుడు ఐరన్ లెగ్ శ్రుతీ కాస్త గోల్డెన్ లెగ్ అయిపోయింది. అలా రెండు రకాల మాటలు ఎలా మాట్లాడతారో ఇప్పటికీ నాకు అర్థం కాదు. కామెంట్ చేసే వల్ల ఆలోచన తీరు ఇలాగే ఉంటుందనుకున్నా. దయచేసి నా కాళ్ల ను నాకు వదిలేయండి. విమర్శలు, ప్రశంసలు నాకొద్దు. అప్పట్లో నేను నటించిన 'త్రీ' సినిమా సక్సెస్ కాలేదు. నేనెంతో కష్టపడి చేసిన సినిమా హిట్ అవ్వనందుకు చాలా బాధపడ్డా. అదే సినిమా ఇప్పుడు వస్తే బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుంది. 'వై దిస్ కొలవెరి' పాట కంటే కూడా సినిమానే పెద్ద హిట్ అవుతుంది' అన్నారు శ్రుతీ.

# మీ రూల్స్ ఎవరికి చెప్పారు ఎక్కడ పెట్టారు




ఇండియన్ చిత్రాలకు ఓవర్సీస్‌లో క్రేజ్ ఎక్కువ. అందులోనూ తెలుగు చిత్రాలకు మరీ ఎక్కువ. తాజాగా పవన్ కల్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' ఓవర్సీస్‌లో భారీ స్థాయిలో విడుదలైంది. అభిమానులు ప్రతి చోటా కోలాహలం చేశారు. అయితే అభిమానుల చేష్టలు కొన్ని సందర్భాల్లో మంచిగా ఉన్నా.. పలు సందర్భాలో పరువు తీసే విధంగా ఉంటాయి. యూకేలోని సినీ వరల్డ్ థియేటర్‌లోఫాన్స్ చేసిన హంగామా ట్రోలింగ్‌కు గురైంది. 'హరిహర వీరమల్లు' చిత్రం ప్రొజెక్షన్ జరుగుతుండగా ఆ అభిమాని సృష్టించిన హంగామా ఇంటర్‌నెట్ అంతా వైరల్ అయింది. ఇప్పుడిది హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 25న లండన్‌లోని ఓ సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో హరిహర వీరమల్లు చిత్రం షో జరుగుతోంది. తొలిరోజే లండన్ సమీప ప్రాంతాల అభిమానులు అంతా ఆ థియేటర్‌కి చేరుకున్నారు. తమ అభిమాన హీరోని తెరపై చూడగానే ఉత్సాహం ఆపుకోలేక రంగు కాగితాలు స్క్రీన్ పై చల్లుతూ ఎంజాయ్ చేశారు.అయితే విదేశాల్లో థియేటర్లు నిబంధనలకు లోబడి ఉంటాయి. కాన్ఫెట్టిను (రంగు కాగితాలు)థియేటర్‌లో వాడాలంటే ముందుగా థియేటర్ యాజమాన్యం అనుమతి పొందాలి. కానీ అక్కడి అభిమానులు అనుమతి తీసుకోకుండానే సందడి చేయడంతో థియేటర్ సిబ్బంది తీవ్రంగా స్పందించారు. వెంటనే సినిమా స్క్రీనింగ్ నిలిపివేశారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'థియేటర్ ఏది చేసినా చెల్లదు. ఇక్కడ నిబంధనలు కఠినంగా ఉంటాయి. మీరు ఏదైనా చేయాలంటే ముందు అనుమతి కావాలి' అని సిబ్బంది స్పష్టంగా చెప్పినట్లు ఆ వీడియో ద్వారా తెలుస్తోంది. దీనికి ఫ్యాన్స్ కౌంటర్ ఇచ్చారు 'ఇలాంటి రూల్స్ ఉన్నాయని థియేట ర్‌లో ఎక్కడా బోర్డులు కనిపించలేదు' అని వాదించారు.ఇప్పుడీ విషయంపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు 'థియేటర్ సిబ్బంది సరిగ్గా స్పందించారు' అంటుంటే, మరికొందరు "అభిమానులు అత్యుత్సాహం వల్ల ఇతరులకు అసౌకర్యం కలిగింది" అని విమర్శిస్తున్నారు. ఇందులో 'ఇది ఇండియా కాదు' అనే మాట ఇప్పుడు ట్రెండింగ్ ట్యాగ్‌గా మారింది.

# ఫిల్మ్ ఛాంబర్‌కు ఎన్నికలు నిర్వహించాలి





షెడ్యూల్ ప్రకారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌కు ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే పోరాటం చేస్తామని పలువురు నిర్మాతలు హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రొడ్యూసర్స్ సెక్టార్ మాజీ అధ్యక్షుడు డా.ప్రతాని రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నిర్మాతలు కె.ఎస్.రామారావు, అశోక్ కుమార్, బసిరెడ్డి, మోహన్ గౌడ్, విజయేందర్ రెడ్డితోపాటు సి.కల్యాణ్ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.ఎస్.రామారా వు మాట్లాడుతూ 'తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌కు 50 ఏళ్లకు పైగా చరిత్ర ఉంది. ఇలాంటి గొప్ప అసోసియేషన్‌ను క్రమశిక్షణ ప్రకారం కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా. అధ్యక్షులు భరత్ భూషణ్‌కి, ఇతర సభ్యులకు షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని అన్నారు. సి.కల్యాణ్ మాట్లాడుతూ' ఈనెల 30న జరగాల్సిన ఈసీ మీటింగ్‌ను తిరుపతిలో నిర్వహిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని, న్యాయపరంగా పోరాటం చేస్తామని' అన్నారు. అశోక్ కమార్ మాట్లాడుతూ 'ఈసీ మీటింగ్‌లో అంబికా ప్రసాద్ అనే ఒక చిన్న డిస్ట్రిబ్యూటర్ చెప్పాడని ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రస్తుతసభ్యులకు షెడ్యూల్ ప్రకారం కమిటీ నాయకులు చెప్పడం ఆశ్చర్యంగా ఉంది' అని అన్నారు. ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ 'ఇండస్ట్రీలోని ప్రతి స్టార్‌కు, ప్రొడ్యూసర్‌కు ఇందులో సభ్యత్వం ఉంది. అలాంటి తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో నిరంకుశంగా మేమే కొనసాగుతాం అనడం కరెక్ట్ కాదు. ఎన్నికల నిర్వహణ విషయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలవబోతున్నాం. అలాగే మన ఎంపీలతోనూ పార్లమెంట్‌లో ఈ విషయాన్ని ప్రస్తావింపజేస్తాం' అని అన్నారు.

# రెండు సమోసాలు తిని ఆ సినిమాను
## విజయ్ దేవరకొండ రిజెక్ట్ చేశాడు : గౌతమ్ తిన్ననూరి




టాలీవుడ్ నుంచి వచ్చిన క్లాసిక్ చిత్రం మళ్ళీ రావా సినిమాను విజయ్ దేవరకొండ రిజెక్ట్ చేసినట్లు తెలిపాడు ఈ సినిమా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి. ఆయన దర్శకత్వంలో తాజాగా రాబోతున్న చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాలో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తుండగా.. సితార ఎంటర్‌టైన మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో గౌతమ్ మాట్లాడుతూ.. తన మొదటి సినిమా మళ్ళీ రావా సినిమాపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సినిమాలో మొదట కథానాయకుడిగా గౌతమ్ విజయ్‌ని అనుకున్నాడట. అయితే ఈ సినిమా కథ విజయ్‌కి చెప్పినప్పుడు రెండు సమోసాలు తిని నాకేమి ఎక్కట్లేదు బాస్.. నేను వెళుతున్నాను అంటూ విజయ్ వెళ్లిపోయాడు. దాంతో ఆ సినిమాను సుమంత్‌తో తీశాను. ఈ చిత్రం తర్వాత మంచి హిట్ అయ్యింది. అయితే ఆ తర్వాత విజయ్‌తో చేయాలని ఎప్పటినుంచో ఉంది. ఒకరోజు విజయ్ నాకు కాల్ చేసి మనం సినిమా చేద్దాం ఏ కథ ఉన్నా ఒకే అని చెప్పాడు అలా కింగ్‌డమ్ తెరకెక్కిందంటూ గౌతమ్ చెప్పుకోచ్చాడు.మళ్లీరావా విషయానికి వస్తే.. అక్కినేని సుమంత్ హీరోగా ఆకాంక్ష సింగ్ ఆకాంక్ష సింగ్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం 2017లో విడుదలై మంచి హిట్‌ను అందుకుంది. ఆకాంక్ష సింగ్‌సమో సాలు తిని ఈ చిత్రంతో తెలుగు సినిమాకు ఎంట్రీ ఇచ్చింది. శ్రావణ్ భరద్వాజ్ సంగీతం అందించిన ఈ సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. వరుస పరజయాలతో సతమతవవుతున్న సుమంత్ మళ్ళి రావాతో సూపర్ హిట్ అందుకున్నాడు

# మా బాలయ్య బంగారం



తన అభిమానులు ఆపదలో ఉంటే తట్టుకోలేరు నందమూరి బాలకృష్ణ. సమాచారం ఇలా అందుకోవడం చాలు.. ఠక్కున తానున్నానని భరోసా ఇస్తూ సాయం చేస్తారు బాలకృష్ణ. ఇటీవల తన అభిమాని ఒకరు అనారోగ్యానికి గురైతే.. మా మంచి బాలయ్య చొరవ తీసుకుని మరీ.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సాయం అందేలా చేశారు. ఆ వివరాలు ఇలా..కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన బద్రి స్వామి అనే వ్యక్తి.. నందమూరి బాలకృష్ణకు వీరాభిమాని. ఇటీవల కాలంలో బద్రి స్వామి అనారోగ్యానికి గురయ్యాడు. కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. చికిత్స చేయించు కునేందుకు అతడు ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న నందమూరి బాలకృష్ణ తన అభిమాని బద్రి స్వామికి చికిత్స అందించేందుకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అతడికి 10 లక్షల రూపాయలు అందేలా చొరవ చూపారు.చికిత్సకు 20 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. ఆర్థిక సమస్యల కారణంగా చికిత్స చేయించుకోలేక బద్రి స్వామి ఇబ్బంది పడ్డాడు. ఈ విషయాన్ని ఆదోని నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు బాలయ్య దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే స్పందించిన బాలకృష్ణ ప్రభుత్వం ద్వారా 10 లక్షలు ఎల్ఓసి మంజూరు చేయించారు. సంబంధిత ఎల్ఓసి మంజూరు పత్రాన్ని బాలకృష్ణ సతీమణి వసుంధర అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణకు ఆదోని అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు. అభిమాని అనారోగ్యంతో ఉండటం చికిత్స చేయించుకోలేక ఆపదలో ఉండటాన్ని గుర్తించి స్పందించి సహాయం అందించడం పట్ల బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు

# 'వార్ 2'లో నేను లేకపోవడానికి
# కారణం అదే : వాణీ కపూర్



బాలీవుడ్ స్టార్ బ్యానర్ యష్ రాజ్ ఫిల్మ్స్ నుంచి ప్రతిష్టాత్మక స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2' 2019లో వచ్చిన బ్లాక్‌బస్టర్ 'వార్' సినిమాకి ఇది సీక్వెల్. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్‌తో పాటు, టాలీవుడ్ సంచలనం జూనియర్ ఎన్టీఆర్, నటి కియారా అద్వానీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఇండిపెండెన్స్ డే కానుకగా ఆగష్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా మొదటి పార్ట్‌లో నటించిన బాలీవుడ్ నటి వాణీ కపూర్ వార్ 2లో చేయకపోవడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.నా పాత్ర వార్ పార్ట్ 1లోనే ముగిసిపోయింది. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్, టైగర్ ష్రాఫ్ నేను ఈ ముగ్గురం సీక్వెల్‌లో లేము. నేను, టైగర్ ఇద్దరం 'వార్'లో చనిపోయాము. కాబట్టి టైగర్ తిరిగి వస్తే, నేను కూడా తిరిగి వస్తానంటూ చెప్పుకోచ్చింది వాణీ కపూర్. వాణీ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా రాబోతున్న 'మండల మర్డర్స్' అనే వెబ్ సిరీస్‌లో కీలక పాత్రల్లో నటిస్తుంది.

# ఆమె లేకపోతే నేను లేను



కన్నడ చిత్రపరిశ్రలో అత్యంత డిమాండ్ ఉన్న హీరోలలో ఉపేంద్ర ఒకరు. నటుడిగానే కాకుండా రచయితగా, దర్శకుడిగా, నిర్మాతగా తనదైన ముద్రవేశారు. విభిన్న కంటెంట్ చిత్రాలతో ఇండస్ట్రీలో సక్సెస్ అయ్యారు. ఎ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఉపేంద్ర ఇప్పుడు వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. అటు హీరోగా.. ఇటు దర్శకుడిగా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలను రూపొందిస్తున్నారు. ఇదిలా ఉంటే.. సినిమాల్లో తనకు స్ఫూర్తి, గాడ్ ఫాదర్ ఎవరనే విషయాన్ని వెల్లడించారు ఉప్పీ. శుక్రవారం బెంగుళూరులో జరిగిన దివంగత హీరోయిన్ సరోజా దేవి సంతాప సభలో పాల్గొన్న ఉప్పీ ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సందర్భంగా ఉప్పీ మాట్లాడుతూ సరోజా దేవి లేకపోతే ఈరోజు తాను ఇండస్ట్రీలో లేకపోయేవాడినని అన్నారు. " నేను దర్శకత్వం వహిం చిన ఎ సినిమా విడు దలకు సెన్సార్ సమస్య వచ్చింది. ఆమె లేచి నిలబడి నన్ను చూసి చప్పట్లు కొడుతూ నేను తీసిన ఎ సినిమాపై ప్రశంసలు కురిపించారు. ఆమె మా సినిమాను సెన్సార్ చేసింది. నేను ఆమె ను కలిసినప్పుడల్లా, నువ్వే నేను హీరో అయ్యేవాడిని కా దని నే ను ఆమెకు చెప్పేవాడిని. ఆమె నా కెరీర్‌లో నాకుమద్దతు ఇచ్చినదేవతామూర్తి" అని అన్నారు

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com